


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :137 | శనివారం సెప్టెంబర్ 05, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

## భారత్ ముందే హెచ్చరించింది.. మేం వింటేగా!



- చైనాపై భారత్ ముందే హెచ్చరించింది
- మోదీ మాట వినలేదు: బెల్జియం ప్రధాని
- చైనా చౌక వస్తువులతో యూరప్‌కు నష్టం
- ఐరోపా పరిశ్రమలు బలహీనపడ్డాయి
- విదేశీ సరఫరాలపై ఆధారపడాల్సి వచ్చింది
- ఇక భారత్ మాట వింటాం: బార్ట్ డె వెవర్
- భారత్ మా జాబితాలో నెం.1
- భారత్ కీలక భాగస్వామి: బెల్జియం
- భారత్‌తో బంధాలు మరింత బలోపేతం
- CII కార్యక్రమంలో బెల్జియం ప్రధాని వ్యాఖ్య

మిగతాది 2లో



## మెలోనీ రికార్డు..

### ప్రధాని మోదీ శుభాకాంక్షలు

రెండో ప్రపంచ యుద్ధానంతరం సుదీర్ఘకాలం పదవిలో ఉన్న ఇటలీ ప్రధానిగా జార్జియా మెలోనీ రికార్డు నెలకొల్పారు. దీంతో ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మెలోనీ నాయకత్వంపై ఇటలీ ప్రజలు ఉంచిన నమ్మకానికి ఇదే నిదర్శనమన్నారు. భారత్-ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఆమె స్నేహం కీలక పాత్ర పోషించిందని

మిగతాది 2లో

## నేపాల్.. ఇంకా ఆచూకీ లేని 275 మంది భారతీయులు



నేపాల్ జలప్రళయంలో 275 మంది భారతీయుల ఆచూకీ ఇంతవరకు తెలియరాలేదని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. నేపాల్‌లో చిక్కుకుపోయిన 166 మందిని అక్కడి సిబ్బంది రక్షించినట్లు తెలిపింది. 1,907 మంది భారతీయులు చైనా నుంచి నేపాల్‌కు సురక్షితంగా చేరుకున్నారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ తెలిపారు. నేపాల్ వరదల్లో మరణించినవారి సంఖ్య 1,295కు చేరగా, సుమారు 5వేల మంది ఆచూకీ లభ్యం కాలేదు.

## ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై పవన్ ఆగ్రహం



మిగతాది 2లో


- గోదావరి కాలుష్యంపై పవన్ ఆగ్రహం
- సగం కాలుష్యం పేపర్ మిల్స్‌దేనని వ్యాఖ్య
- పన్నులు చెల్లించడం లేదని ఆరోపణ
- 12 ఏళ్లుగా పన్నులు చెల్లించలేదని వెల్లడి
- పన్నుల కోసం కోర్టుల్లో కాలయాపన

## నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటన

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటించారు. నారాయణపేట జిల్లా మద్దూరులో ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల పనులను సీఎం పరిశీలించారు. పాఠశాల నిర్మాణ ప్రణాళికలను పరిశీలించి ప్రాంగణమంతా కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు. భూములిచ్చిన రైతులతో మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఆ తర్వాత వికారాబాద్ జిల్లా హకీంపేట చేరుకున్న సీఎం.. విద్యా హబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.



## కేరళంలో అమృతపురి ఆశ్రమాన్ని సందర్శించిన మంత్రి లోకేశ్



కొల్లం: ఏపీ మంత్రి నారా లోకేశ్ ( చీ ఖ తీ ఖ ా శీ ని వ ం ష్ట్ర ) ేక ం ళ ం లో వ ర్య టిం చా రు. కొల్లం జిల్లాలోని అ వు ృ త ప ు రి ఆశ్రమంతో పాటు అందులోని కాళీ దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. అనంతరం మాతా అమృతానందమయి ఆశీస్సులు పొందారు. అమృత విశ్వవిద్యాపీఠాన్ని సందర్శించి.. క్యాంపస్‌లోని అమృత ఆయుర్వేద కళాశాలను పరిశీలించారు. అమృతపురి ఆశ్రమంలో లోకేశ్ సుమారు మూడు గంటల పాటు గడిపారు.

## బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలన్నీ అభివృద్ధి చేస్తాం: మంత్రి పొంగులేటి

భద్రాచలం: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దర్శించుకున్నారు. ప్రధాన ఆలయంలోని స్వామి వారి ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.351 కోట్లతో చేపడుతున్న ఆలయ పునఃనిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. భద్రాద్రి ఆలయాన్ని భక్తులు మెచ్చేలా విశాలంగా, అత్యంత సుందరంగా పునర్నిర్మిస్తామని తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అన్ని ఆలయాలను పుష్కరాల నాటికి అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. అందులోభాగంగానే రాములోరి ఆలయాన్ని, భద్రాచలం పట్టణాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తామని తెలిపారు.



## కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి తీసుకోం: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



మిగతాది 2లో

హైదరాబాద్: పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల్లో కొందరు తిరిగి బీఆర్ఎస్ )లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని.. వారిలో ఒకరిద్దరు మినహా ఎవరినీ తీసుకోబోమని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు. మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. మాజీ మంత్రి కొండా సురేఖ అంశంపైనా జగదీశ్‌రెడ్డి స్పందించారు.

## ఆ ప్రచారం నమ్మొద్దు.. బిగ్ అప్‌డేట్‌పై స్పందించిన కొండా సురేఖ

హైదరాబాద్: త్వరలో బిగ్ అప్‌డేట్ ఉంటుందని తాను ప్రకటించినట్టు జరుగుతున్న ప్రచారాన్ని మాజీ మంత్రి కొండా సురేఖ ఖండించారు. కొండా సురేఖ పేరుతో ఉన్న ఫేస్‌బుక్ ఖాతాలో "త్వరలో బిగ్ అప్‌డేట్ ఉంటుంది. 'వెయిట్ ఈజ్ ఆల్‌మోస్ట్ ఓవర్'.." అంటూ ఆసక్తికర పోస్టు వైరల్ అయింది. దీనిపై కొండా సురేఖ స్పందించి.. సోషల్ మీడియా వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు.



"వివిధ సోషల్ మీడియా వేదికల్లో నా పేరుతో ప్రసారమవుతున్న పోస్టులతో మాకు ఎలాంటి సంబంధం లేదు. మీడియా ప్రతినిధులు, ప్రజలు కేవలం అధికారిక ఖాతాల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే ప్రామాణికంగా తీసుకోవాలని కోరుతున్నాం" అని పోస్టు చేశారు.

## వైకాపా నేత జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు



మిగతాది 2లో

## తెలుగు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు కీలక సూచనలు




హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే జలాశయాల నుంచి నీటిని దిగువకు విడుదల చేయవద్దని సూచించింది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలని పేర్కొంది. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పింది. ఉమ్మడి జలాశయాల్లో తక్కువ నీరు ఉన్నందున పొదుపుగా వాడుకోవాలని సూచించింది. కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యమివ్వాలని విభజన చట్టం చెబుతోందని కృష్ణా బోర్డు పేర్కొంది.

## ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల




మిగతాది 2లో

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# సంపాదకీయం

## ప్రజాస్వామ్యానికి శక్తులు ఉడిగాయా? ఉన్నాయా?

క్రమబద్ధంగా జరిగే ఎన్నికలూ, అధిక సంఖ్యలో పాల్గొనే ఓటర్లూ, శాంతియుతంగా ప్రభుత్వాలు మారటాలూ.. ప్రజాస్వామ్యమంటే ఇదే అనుకుంటాం. ఇలా చూస్తే మన ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే ఘనమైందిగా కనిపిస్తుంది. ఏ దేశమూ మనకు సాటిరానిది గానే అనిపిస్తుంది. దీన్నే అసలుసిసలైన ప్రజాస్వామ్యంగా భావిస్తే అందరికంటే ర్యాంకుల్లో మనమే ముందుంటాం. కానీ వీ--డెమ్ (వెరైటీస్ ఆఫ్ డెమొక్రసీ) ఇనిస్టిట్యూట్ తాజాగా మన ప్రజాస్వామ్యానికి ఇచ్చిన ర్యాంకు చాలా దయనీయంగా ఉంది. 179 దేశాల్లో భారత్‌కు 106వ స్థానం లభించింది. కిందటి ఏడాది 100వ ర్యాంకు ఉంటే అది ఈ ఏడాది 106కు పడిపోయింది. అన్నిరకాల ప్రాథమిక హక్కులను హరించివేసిన 1975 నాటి ఎమర్జన్సీ కాలం తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం ఇంతటి దుస్థితికి దిగజారటం ఇప్పుడేనని వీ--డెమ్ నివేదిక పేర్కొంది.

ఎన్నికల ద్వారా అధికారాన్ని కైవసం చేసుకునే పార్టీలూ, నేతలూ నియంతృత్వ పోకడలను ప్రదర్శిస్తూ, అసమ్మతిని నయానాభయానా అణచి, వ్యవస్థలన్నిటినీ నిర్వీర్యం చేసి.. తమకు ఎదురులేని రీతిలో వ్యవహారాలను నడపటాన్ని 'ఎలక్టోరల్ అటోక్రసీ'గా వర్ణించటం ఇటీవల కాలంలో బాగా పెరిగింది. భారత్‌ను ఆ కోవలోకి చేర్చటమే కాదు... తాజా నివేదికలో మన దేశాన్ని పాకిస్థాన్, కజకిస్థాన్ సరసన వీడెమ్ నివేదిక నిలబెట్టింది. న్యాయవ్యవస్థలో జవాబుదారీతనం లోపించటం, ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తితో వ్యవహరించలేకపోవటం, ప్రభుత్వ యంత్రాంగంలో నిష్పాక్షికత గణనీయంగా క్షీణించటం అనేవి ఒక ప్రజాస్వామ్య దేశంగా భారత్ ర్యాంకు పడిపోవటానికి కారణాలుగా వీ--డెమ్ వ్యాఖ్యానించింది. భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు అడ్డంకులూ, పౌరసమాజానికి తన గళం వినిపించటంలో వివిధ రూపాల్లో ఎదురయ్యే ఇబ్బందులూ భారత ప్రజాస్వామ్య నాణ్యతను బాగా దెబ్బతీశాయని కూడా విమర్శించింది. ఎలక్టోరల్ అటోక్రసీ మీదే గాక, 'డెమొక్రటిక్ బ్యాక్‌స్లైడింగ్' అనే పేరు మీద కూడా ఇటీవల కాలంలో చాలా రచనలు వచ్చాయి. ఎలక్టోరల్ అటోక్రసీ అన్నా, డెమొక్రటిక్ బ్యాక్‌స్లైడింగ్ అన్నా అర్థంలో పెద్దగా తేడాలేదు. ప్రజాస్వామ్యం అన్ని విధాలుగా దిగజారి ఆలోచనల్లో ఆచరణలో నియంతృత్వ ధోరణులు పెరుగుతున్నాయని చెప్పటానికే ఆ రెండు పదబంధాలను వాడుతున్నారు.

ప్రజాస్వామ్య క్షీణతా, నియంతృత్వ ధోరణుల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ప్రబలం అవుతుంటే, వాటి తాలూకూ విపరిణామాల వల్ల నష్టపోయేది సాధారణ ప్రజలే. ముఖ్యంగా పెద్దగా ఆస్తిపాస్తులూ లేకుండా వేతనాల మీద ఆధారపడేవారే అందులో ప్రధానంగా ఉంటారు. సంపదలో, ఆదాయంలో వాటా తక్కువగా ఉన్నవాళ్లే గొంతెత్తాల్సి వస్తుంది. అలా ఎత్తే అవకాశాలను తగ్గించటం ప్రజాస్వామ్య దేశాల్లో కూడా ఎక్కువవుతోంది. ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో మత, జాతి విద్వేషాల చుట్టూ ప్రజలను ఊపేసే నాయకులు రంగం మీదకు వస్తారు. వీళ్లందరూ ఎన్నికల్లో మెజారిటీ జనాభిమానం పొందుతారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని లోపల నుంచీ బలహీనపరుస్తారు. 2000 సంవత్సరం తర్వాత అన్ని దేశాల్లో ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగాయి. వీటితోపాటే అరచేతిలో వైకుంఠాన్ని చూపిస్తామనే జనాకర్షక నేతల ప్రాబల్యమూ పెరిగింది. భారత్ లాంటి దేశాల్లోనే కాదు... అమెరికాలో సైతం ప్రజాస్వామ్య క్షీణతపై ఆలోచనాపరుల్లో భయం పట్టుకుంది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను బహిరంగంగా తూలనాడటం, ఫలానా విధంగా తీర్పులు ఇవ్వాలని న్యాయస్థానాలను హెచ్చరించటం, చట్టసభలను ఖాతరు చేయకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవటం లాంటివి ప్రపంచ దేశాలన్నిటి మీదా ప్రభావం చూపుతున్నాయి. అన్నింటా అమెరికా వైపుచూసే వివిధ దేశాల్లోని పాలకులకు తాము ఆ దారిలో ఇంకా ఎక్కువ వేగంగా అడుగులు వేసేలా అవి ప్రేరణను ఇస్తున్నాయి.

ప్రజాస్వామ్యానికి అన్ని వైపుల నుంచి ఇలా సమస్యలు చుట్టుముడుతున్న నేపథ్యంలో దాని మనుగడపైనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఆర్థికశాస్త్రంలో రెండేళ్ల క్రితం నోబుల్ బహుమతి పొందిన డరాన్ అసెమోగ్లూ ఈ సమస్యలన్నిటినీ విశ్లేషిస్తూ 'ఉదారవాద ప్రజాస్వామ్యానికి ఏమైంది?' అంటూ తాజాగా ఒక సమగ్ర పుస్తకాన్ని ప్రచురించారు. ప్రజాస్వామ్యం నిలబడాలంటే ఏం చేయాలన్నదే ఆయనకు ప్రధానం కాబట్టి ఆ కోణంలోనే కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఆధునిక రాజకీయాల్లో ప్రజాస్వామ్యాన్ని అత్యుత్తమ వ్యవస్థగా, జీవన విధానంగా భావించే వారికి ఆయన ప్రతిపాదనలు ఆలోచనాత్మకంగా ఉంటాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే దాన్ని మళ్లీ సాధారణ ప్రజల జీవితాలను మెరుగుపరచేలా చేయగలగాలి. దాన్నే ఆయన 'వర్కింగ్ క్లాస్ లిబరలిజం'గా వర్ణించారు. అమెరికా, పశ్చిమయూరపు దేశాల్లో రెండో ప్రపంచయుద్ధం ముగిసిన నాటి నుంచి దాదాపు 30 ఏళ్లు ప్రజల జీవనప్రమాణాలు విశేషంగా మెరుగుపడ్డాయి. ఆర్థికరంగాన్నీ, ప్రజల, కార్మికుల బాగోగులనూ మార్కెట్ శక్తులకే వదలివేయకుండా ప్రభుత్వాలు జాగ్రత్తలు తీసుకున్నాయి. ప్రజల సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని పాలనకు ముఖ్య కర్తవ్యంగా భావించాయి. ఈ కారణంగానే ప్రజలు ఉదార ప్రజాస్వామ్యంలో నమ్మకాన్ని పెంచుకున్నారు. ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ తమకు అండగా ఉంటుందని భావించారు. 1950ల తర్వాత పరిశ్రమలు పెరిగాయి. ఉద్యోగాలు పెరిగాయి. కార్మికుల జీతాలు పెరిగాయి. మధ్యతరగతి విస్తరించింది. ప్రభుత్వసేవలు మెరుగయ్యాయి. విద్య, ఆరోగ్య రంగాల్లో ఎంతో పురోగతి సాధ్యమైంది. ఆర్థికాభివృద్ధి ఫలితాలు అన్నివర్గాల ప్రజలకూ చేరటం వల్ల 'ఈ వ్యవస్థలో నాకూ స్థానం ఉంది' అన్న భావన ప్రజల్లో బలపడింది.

ఒకప్పుడు స్వేచ్ఛకూ, ప్రజాస్వామ్యానికీ, ఆర్థికాభివృద్ధికీ విజయవంతమైన నమూనాగా లిబరల్ డెమొక్రసీ కనపడింది. ఇప్పుడు దానికి గండిపడింది. ప్రజలతో ఆర్థిక, రాజకీయ సంబంధాన్ని క్రమంగా డెమొక్రసీ కోల్పోయింది. ఇది ఒక్కసారిగా జరగలేదు. 1980ల తర్వాత మొదలై 2000ల తర్వాత తీవ్రమైంది. 'మా ఉద్యోగాలు భద్రంగా లేవు. మా ఆదాయం పెద్దగా పెరగటం లేదు. మా పిల్లల భవిష్యత్తు మాకంటే మెరుగ్గా ఉంటుందన్న నమ్మకం కలగటం లేదు. రాజకీయ నాయకులు మా వినతులను వినటం లేదు. దేశం అభివృద్ధి అవుతోంది. కానీ ఆ ప్రయోజనం మాకు తగినంతగా దక్కటం లేదు' అన్న మాటలు సగటు మనుషుల నుంచి వినిపించటం ఇప్పుడు సాధారణమైంది. 'ప్రతి వ్యక్తికీ తనకు నచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఉంది'.. లిబరలిజం అంటే అంతకు మించి ఏముంటుంది? అని అనుకుంటే సంక్షోభం అర్థంకాదు. నచ్చినట్లు జీవించే స్వేచ్ఛ ఉండటం వల్ల జీవన ప్రమాణాలు వాటంతట అవే పెరగవు. స్వేచ్ఛను ఉపయోగించుకుని మెరుగైన జీవితాన్ని ఏర్పరచుకునే పరిస్థితులనూ, అవకాశాలనూ ప్రభుత్వాలు సృష్టించాలి. ఒకప్పుడు లక్షలాది కార్మికుల అవసరం ఉండేది. కార్మికులు కూడా సంఘటితంగా ఉండి డిమాండ్లు సాధించుకునేవారు. ఎక్కువ జీతాల కోసం పోరాడగలిగేవారు. వారికి రాజకీయ ప్రాధాన్యత ఉండేది. ఇప్పుడన్నీ పోయాయి. ఆటోమేషన్ పెరిగింది. ఫ్యాక్టరీలు కనుమరుగయ్యాయి. కార్మిక సంఘాలు బలహీనపడిపోయాయి. 1990ల తర్వాత (పోస్ట్ ఇండస్ట్రియల్) బాగా ఉన్నత చదువులు చదివిన వారికీ, టెక్నాలజీ నిపుణులకూ ప్రాధాన్యం పెరిగింది. ఉద్యోగాలన్నీ ఫైనాన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఐటీ రంగాలకు తరలిపోయాయి. సాధారణ చదువులు చదివినవారు వెనుకబడిపోయారు. వేతనాల్లోనూ విపరీత వ్యత్యాసాలు పెరిగాయి. సంప్రదాయ పరిశ్రమలు, రంగాలపై ఆధారపడినవాళ్లు స్థిరత్వాన్ని కోల్పోయారు. అందుకే కొద్ది ఉద్యోగాలను మాత్రమే కల్పించే విధానాలకు పెద్దపీట వేసిన నిపుణుల పట్ల వ్యతిరేకత ప్రబలింది. రాజకీయాల్లోనూ ఉన్నతవర్గాల ప్రాబల్యం పెరిగింది. వీరందరిపై మధ్య, కింది వర్గాల ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ఉపయోగించుకుని ట్రంప్ లాంటి నేతలు అధికారంలోకి వచ్చారు. ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్న విధానాలపైనా, వాటి సృష్టికర్తపైనా పోరాడుతున్నామంటూ ఉద్రేక ప్రసంగాలు చేసి ఎన్నికల్లో గెలిచారు.

ఐటీ విప్లవం, ఆటోమేషన్ కలిగించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాల నుంచి కృత్రిమమేధ (ఏఐ) కూడా ప్రజలను గట్టెక్కించలేదు. ఏఐని ఎవరికి ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తున్నారో పరిశీలిస్తే కానీ దాని ప్రభావం అర్థంకాదు. కార్మికులను తొలగించటం, నిరుద్యోగ భయాన్ని మరింత పెంచటం, వీటితో పాటు అసమానతలు మరింత హెచ్చేలా చేయటం... ఏఐ వల్ల జరిగితే సంక్షోభం యథాతథంగా ఉంటుంది. ప్రజాస్వామ్యంలో నమ్మకం మరింతగా సడలిపోతుంది. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ తమకు ఏమీ చేయటం లేదన్న భావనను మరింత ఎక్కువ చేస్తుంది. లిబరల్ డెమొక్రసీని కాపాడుకోవాలంటే అది మళ్లీ సాధారణ ప్రజల జీవితాల మెరుగుదలకు తోడ్పడాలి. గౌరవంగా జీవించగల ఉద్యోగాలను కల్పించాలి. ఏమీ చేయలేని అశక్తులుగా ఉద్యోగులను మార్చకూడదు. అభివృద్ధి ఫలాలు (షేర్డ్ ప్రాస్పరిటీ) విస్తృతంగా ప్రజలకు చేరాలి. విధాన నిర్ణయాల్లో కేంద్రీకరణకు స్వస్తిపలకాలి. ఒక్కమాటలో చెప్పుకోవాలంటే ప్రజలకు సామాజిక, ఆర్థిక, ఉద్యోగ భద్రతనూ, నిజమైన రాజకీయ భాగస్వామ్యాన్నీ అందిస్తేనే లిబరల్ డెమొక్రసీ భవిత పదిలంగా ఉంటుంది. అది చేయలేనప్పుడు ప్రజలు ప్రత్యామ్నాయాల వైపు చూస్తారు. లిబరల్ డెమొక్రసీకి అప్పుడు అసలైన ప్రమాదం ముంచుకొస్తుంది.

ప్రధాన స్రవంతికి చెందిన అసెమోగ్లూ లాంటి ఆర్థికవేత్తలు కూడా విపరీత సంపద, ఆదాయ కేంద్రీకరణలతో వచ్చే సమస్యలు సమాజాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ ఛిన్నాభిన్నం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించటం చాలా మందిని ఆలోచింపచేస్తోంది. టెక్నాలజీని... అది ఏఐ అయినా... మరొకటైనా దాని మానాన దాన్ని వదిలేస్తే మొదటికే మోసం తెస్తుంది. హఠాత్తుగా ఎందరి జీవితాలనో తారుమారు చేస్తుంది. హద్దుల్లేని లాభార్జన, అడ్డూఅదుపూ లేకుండా సంపదలు కొందరి చేతుల్లో పోగుపడటం సమాజాన్ని నిరాశమయంగా మార్చుతుంది. నిరాశ ఆవహించిన మనుషులూ, సమాజాలూ ఎప్పటికైనా ప్రమాదకరమే! ఆ ప్రమాదం ముదిరితే లిబరల్ డెమొక్రసీకీ కష్టకాలమే!

ఎడిటర్ చైతన్య

## వైకాపా నేత జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు

మొదటి పేజీ తరువాయి

నల్లజర్ల: తూర్పు గోదావరి జిల్లా రాజానగరం వైకాపా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా (జీుఎెఝుఎజూబుఎఱ ఝుయిఝు)పై నల్లజర్ల పోలీసు స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ నెల 2న దూబచర్లలో జరిగిన వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజును కించపరిచేలా జక్కంపూడి రాజా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై దూబచర్లకు చెందిన తెదేపా నాయకుడు బోడిగడ్ల నాగరఘు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయబాబు తెలిపారు.

## కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి తీసుకోం:

మొదటి పేజీ తరువాయి

"పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి తీసుకునేది లేదని చాలా మంది నేతలకు ఇప్పటికే చెప్పాం. కొండా సురేఖను కూడా పార్టీలోకి తీసుకోం. బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దరఖాస్తు చేసినా ఆయన్ను తీసుకునేది లేదు. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సోదరులు బీఆర్ఎస్‌లోకి వస్తామంటే పార్టీ తిరస్కరించింది. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే డబ్బులకు అమ్ముడుపోయినట్టే. ఆరోపణలు చేసింది కొండా సురేఖ కాదు.. ఆమె కుమార్తె. గతంలో రాజగోపాల్‌రెడ్డితో పాటు చాలా మంది నేతలు నేరుగా పార్టీపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను తప్పుబట్టారు" అని జగదీశ్‌రెడ్డి అన్నారు.

## ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యంపై పవన్ ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

**తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చాం**
**ఇక ఉపేక్షించం: పవన్**
**పేపర్ మిల్స్‌పై కఠిన చర్యలు తీసుకుంటాం**

అమరావతి: ఆంధ్రా పేపర్ మిల్స్ యాజమాన్యం వైఖరిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం వద్ద గోదావరి కాలుష్యంలో సగం ఆంధ్రా పేపర్ మిల్స్‌దేనని ఆక్షేపించారు. నదిలోకి కాలుష్యాన్ని విడిచిపెడుతూ పన్నులు మాత్రం ఎగ్గొడుతున్నారన్నారు."ఆంధ్రా పేపర్ మిల్స్.. పన్నులు చెల్లించి పుష్కరకాలం దాటింది. పన్నులు చెల్లించమంటే కోర్టులకెళ్లి కాలయాపన చేస్తున్నారు. పన్నులు చెల్లించేందుకు ఇంతటి బాధ్యతారాహిత్యం ఎందుకు? తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చినా స్పందించడం లేదు. నోటీసు పంపి 3 నెలల సమయం ఇచ్చినా కనీస స్పందన లేదు. ఆంధ్రా పేపర్ మిల్స్‌పై ఇక ఉపేక్షించం.. కఠిన చర్యలు తీసుకుంటాం" అని పవన్ పేర్కొన్నారు.ంది.

## ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, ఐక్యత: ఎమ్మెల్యే



చినగంజాం: ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, ఐక్యత ఉంటుందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సంతరావూరులో శుక్రవారం వైభవంగా శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ భూమిపూజలో ఎమ్మెల్యే అన్నారు. గ్రామానికి చెందిన ముద్దన శివరామ కృష్ణ , రమాదేవి, వారి కుటుంబ సభ్యులు రూ.35 లక్షల విరాళంగా అదించగా, రూ.70 లక్షలు సీఎజీఎఫ్ నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పూర్తికావాలని ఆకాంక్షించారు. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదని, ప్రజల ఆధ్యాత్మిక చైతన్యానికి, సామాజిక ఐక్యతకు కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. తరతరాలుగా గ్రామ ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం ఆనందదాయకమన్నారు. దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణకు ప్రభుత్వం, దాతల సహకారంతో అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సంతరావూరు పీఏసీఎస్ చైర్ పర్సన్ యార్లగడ్డ లక్ష్మీతో పాటు పలువురు దాతలు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## గుంటూరు బాలిక కిడ్నాప్ కేసు.. హరియాణాలో నిందితుడి అరెస్ట్

గుంటూరు: గుంటూరు బాలిక కిడ్నాప్ కేసులో నిందితుడిగా ఉన్న షేక్ జాన్‌సైదాను పోలీసులు అరెస్ట్ చేశారు. హరియాణా కర్నాల్‌లోని ఓ హోటల్‌లో నిందితుడిని పట్టుకున్నారు. గుంటూరులో పదోతరగతి చదువుతున్న విద్యార్థినిని షేక్ జాన్‌సైదా మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు. బాలిక కిడ్నాప్‌పై ఆమె తండ్రి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. బాలిక ఆచూకీ కనిపెట్టడంలో పోలీసుల వైఫల్యంపై హైకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో ఈ కేసుపై డీజీపీ హరీశ్‌గుప్తా ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి విచారణ చేయించారు. ఈ క్రమంలో హరియాణాలో నిందితుడి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు.

## భారత్ ముందే హెచ్చరించింది.. మేం వింటేగా!

మొదటి పేజీ తరువాయి

చైనా విషయంలో భారత్ తమను ముందుగానే హెచ్చరించిందని బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ అన్నారు. కానీ, అప్పుడు తాము వినకపోవడం వల్ల ఐరోపా దేశాలు అనేక సమస్యలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. చౌకగా దొరికే విదేశీ వస్తువుల దిగుమతికి అనుమతించడంతో యూరప్ దేశాలను అవి ముంచెత్తాయని పేర్కొన్నారు. దీంతో ఐరోపా దేశాల్లో పరిశ్రమలు దెబ్బతినడమే కాకుండా విదేశీ సరఫరాదారులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. దిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ కార్యక్రమంలో బార్ట్ డె వెవర్ పాల్గొని మాట్లాడారు.

"గడిచిపోయిన రోజులు ఐరోపాకు ఓ కఠినమైన వాస్తవాన్ని తెలియజేశాయి. చాలా కాలంగా మార్కెట్లలో విదేశీ ఉత్పత్తులను తక్కువ ధరలకే అమ్ముతుంటే చూస్తూ ఉండిపోయింది. దీంతో పారిశ్రామిక పునాది పూర్తిగా బలహీనపడిపోయింది. కొందరు దీనిని అవకాశంగా ఉపయోగించుకొని మేం పూర్తిగా వారిపై ఆధారపడేలా చేశారు (యూరోపియన్ మార్కెట్లలో చైనా వస్తువుల డంపింగ్‌ను పరోక్షంగా ప్రస్తావిస్తూ). కానీ, ఈ విషయాన్ని ఐరోపా కంటే ముందే భారత్ గుర్తించింది. ఇతర దేశాలపై అధారపడొద్దని మోదీ (గ్రవీ చీుతీవఅఎతీు వీశీఎఱ)అప్పుడే మమ్మల్ని హెచ్చరించారు. కానీ మేం వినలేదు. ఇకపై వింటాం' అని బెల్జియం ప్రధాని పేర్కొన్నారు.

మా జాబితాలో భారత్ నెం.1..

భౌగోళిక రాజకీయ అనిశ్చితి సమయంలో బ్రస్సెల్స్ ఇప్పుడు భారత్‌ను ఒక కీలక, విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని బార్ట్ డె వెవర్ పేర్కొన్నారు. ప్రపంచ దేశాల జాబితాలో భారత్ లేకపోతే వారు ఓ ముఖ్యమైన స్నేహితుడిని కోల్పోతున్నట్లేనని అన్నారు. వాణిజ్య విధానాలను ఆకస్మికంగా మారుస్తూ.. సుంకాలు విధించే దేశాలు విశ్వసనీయమైనవి కావని తెలిపారు. విశ్వాసం ఆధారంగా సంబంధాలు నిర్మించుకోగల భాగస్వాములు బెల్జియంకు ఎంతో అవసరమని తెలిపారు. భారత్‌తో బంధాలను ఆర్థికంగా, రాజకీయంగానే కాకుండా వ్యూహాత్మకంగానూ మరో స్థాయికి తీసుకెళ్లాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మెలోనీ రికార్డు.. ప్రధాని మోదీ శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి

ఇక ముందు కూడా ఆమె మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇరు దేశాల భవిష్యత్తు కోసం ఇటలీతో సన్నిహిత సహకారాన్ని కొనసాగించడానికి భారత్ ఎదురుచూస్తోందని పేర్కొన్నారు.

### మెలోనీ రికార్డు..

జార్జియా మెలోని ప్రభుత్వం ఇటలీ రాజకీయ చరిత్రలో ఒక అరుదైన రికార్డును నెలకొల్పింది. మెలోనీ 1,413 రోజుల పాటు నిరంతరాయంగా అధికారంలో కొనసాగి.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సుదీర్ఘకాలం పదవిలో ఉన్న ప్రధానిగా నిలిచారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసినప్పటి నుంచి అక్కడి ప్రభుత్వాలు సగటున 14 నెలలు మాత్రమే అధికారంలో ఉన్నాయి. గత 80ఏళ్లలో ఇటలీ 68 ప్రభుత్వాలను చూసింది. అందుకు భిన్నంగా మెలోని ప్రభుత్వం రాజకీయ సంక్షోభాలు లేకుండా 2022 నుంచి నిరంతరాయంగా అధికారంలో కొనసాగుతోంది.

## ఏపీలో ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి

అమరావతి: 2026 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పాఠశాల విద్యాశాఖ నుంచి 79 మంది, ఇంటర్ బోర్డు నుంచి 24 మందిని ఎంపిక చేసింది. ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, లెక్చరర్లు, ప్రిన్సిపాళ్ల పేరుతో జీవో జారీ చేసింది. రాష్ట్రస్థాయి కమిటీ సిఫార్సుల మేరకు ఈ అవార్డులను ఖరారు చేశారు. శనివారం గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ప్రభుత్వం సత్కరించను

## ఆ సన్నని గొంతే ఆశలు నింపి.. నేపాల్ టన్నెల్ ఆపరేషన్‌లో అద్భుతం!



నేపాల్ విలయంలో గల్లంతైన తమవారు బతికి వస్తారనే ఆశలు సన్నగిల్లుతోన్న వేళ ఓ అద్భుతం జరిగింది. 9 రోజులుగా ఎదురుచూసి.. కొందరి కర్మకాండలు కూడా చేస్తున్న సమయంలో టన్నెల్ నుంచి ఇద్దరు సజీవంగా బయటపడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది . భోటెకోషి నది ఉప్పొంగడంతో 60 మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పూర్తిగా దెబ్బతినగా.. పలువురు సిబ్బంది త్రిశూలి 3ఏ టన్నెల్‌లో చిక్కుకుపోయారు. అలా కొట్టుకుపోయిన వారి సంఖ్య 42గా తెలుస్తోంది. తాజాగా సహాయ సిబ్బంది ఇద్దరిని రక్షించడంతో మిగిలిన వారూ ప్రాణాలతో బయటపడతారనే ఆశలు చిగురించాయి. మెకానికల్ ఫోర్‌మెన్ సంజయ్ సాహ్, మెకానికల్ సూపర్‌వైజర్ కబీర్ మహర్జన్‌ను సొరంగంలో 170 మీటర్ల లోతు నుంచి కాపాడినట్లు నేపాల్ ఆర్మీ ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ రాజారామ్ బాస్నెట్ వెల్లడించారు.సహాయక చర్యలను పర్యవేక్షించే అధికారులు, నిపుణులు వెల్లడించిన వివరాల ప్రకారం.. మామూలుగా సొరంగం వంటి భూగర్భ ప్రాంతాల్లో కార్మికులు, పర్యాటకులకు సురక్షితమైన ఆక్సిజన్‌తో కూడిన ఎయిర్ ప్యాకెట్స్, ట్రాప్డ్ వాటర్ ఉంటాయి. టన్నెల్ లోపల హానికర వాయువుల కారణంగా ప్రాణాలు కోల్పోకుండా బయటనుంచి పైపులు ద్వారా ఆక్సిజన్ పంపుతుంటారు. మరోవైపు, టన్నెల్ (చీవజూఖశ్రీ ఎబఅఅవశ్రీ =వంఎబవ)లో చిక్కుకుపోయిన సందర్భంలో తమను తాము రక్షించుకోవడానికి ఎత్తుగా ఉన్నవైపు వస్తుంటారు. కానీ, నేపాల్ (చీవజూఖశ్రీ) జల ప్రళయంలో రాళ్లు, వరద, బురద పెద్ద ఎత్తున కొట్టుకురావడంతో అవి వారిని కిందికి నెట్టేసి ఉండొచ్చు కూడా.చిక్కుకున్న వారు ప్రాణాలతో ఉన్నారా..? లేరా..? అనే ఊగిసలాట మధ్య సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బండరాళ్లు, శిథిలాలు తొలగిస్తుండగా.. సమీపానికి వెళ్లేకొద్దీ వారికి లోపల ఉన్నవారి గొంతు సన్నగా వినిపించింది. లోపల దొరికిన నీరు, ఆహారంతో ప్రాణాలు నిలబెట్టుకున్న ఇద్దరు వ్యక్తులు సహాయక సిబ్బందికి కనిపించారు. ప్రమాదకర పరిస్థితుల్లో వారు సొరంగంలోకి దిగి, ఆ ఇద్దరినీ బయటకు తీసుకొచ్చిన దృశ్యాలను నేపాల్ ఆర్మీ 'ఎక్స్' వేదికగా షేర్ చేసింది. "ఆశ అందించిన అద్భుత విజయం ఇది" అని పేర్కొంది."ఈ రెస్క్యూ ఆపరేషన్ అన్నింటినీ తిరగరాస్తోంది (చీవజూఖశ్రీ ఎబఅఅవశ్రీ =వంఎబవ). ఎందుకంటే ఇంతకముందెప్పుడు ఈ స్థాయిలో విద్యుత్ కేంద్రాలు ధ్వంసమై, పలు సొరంగాల్లో సహాయక చర్యలు చేపట్టిన పరిస్థితి లేదు. కార్ల పరిమాణంలో ఉన్న రాళ్లను పగలగొట్టాం. ఇద్దరిని కాపాడటంతో లోపల ఉన్నవారు బతికే ఉండొచ్చనే అనుమానానికి ఇప్పుడు మాకు ఆధారం లభించింది. మేం పడిన శ్రమకు ఫలితం కనిపిస్తోంది" అని ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్న టన్నెల్ రెస్క్యూ ఎక్స్‌పర్ట్ ఆర్నాల్డ్ డిక్స్ జాతీయ మీడియాతో అన్నారు. 2023లో ఉత్తరాఖండ్ టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో కీలకంగా వ్యవహరించిన ఆస్ట్రేలియాకు చెందిన ఈ నిపుణుడు.. భారత్‌కు సుపరిచితులు. ప్రస్తుతం టన్నెళ్ల వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఇది పునర్జన్మ.. ఇది తనకు పునర్జన్మ అని మెకానికల్ ఫోర్‌మెన్ సంజయ్ సాహ్ అన్నారు. ప్రాణాపాయ స్థితిలో హరే కృష్ణ మహామంత్రాన్ని జపిస్తూనే ఉన్నానని చెప్పారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 05, 2026

# తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రూ.28 లక్షల మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో తారు రోడ్డు నిర్మాణం...

- గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ పాలనలో నిధులు లేవని చేతులెత్తేసిన రోడ్లు భవనాల శాఖ...
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేయర్ కోలగాని శ్రీనివాస్ చొరవతో తారురోడ్డు నిర్మాణం పూర్తి... తీరిన ప్రయాణికుల కష్టాలు....



**కరీంనగర్ సెప్టెంబర్ 4 జన తెలంగాణ**
కరీంనగర్ నగరంలోని తీగలగుట్టపల్లి రైల్వే గేట్ మరియు ఆర్వోబీ ప్రాంతంలో ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులకు ఎట్టకేలకు శాశ్వత ఉపశమనం లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచన మేరకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ చొరవతో మున్సిపల్ సాధారణ నిధులు 28 లక్షలతో యుద్ధ ప్రాతిపదికన తారు రోడ్డు నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేశారు. కరీంనగర్ – చొప్పదండి మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు తీగలగుట్టపల్లి వద్ద సరైన రోడ్డు సౌకర్యం లేక గత కొంతకాలంగా తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇక్కడ ఆర్వోబీ నిర్మాణ పనులు జరగాల్సి ఉండగా, కాంట్రాక్టర్‌కు 2028 వరకు గడువు ఉండటంతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. గత బీఆర్ఎస్ పాలనా కాలంలో నిధుల కేటాయింపు, భూసేకరణలో జరిగిన తీవ్ర జాప్యం... నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ కొనసాగుతున్న నిర్లక్ష్యంతో పరిస్థితి దారుణంగా తయారైంది. రోడ్డు వేయాల్సిన బాధ్యత కలిగిన ఆర్అండ్‌బీ శాఖ నిధుల కొరత పేరుతో చేతులెత్తేయడంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. ప్రజల, ప్రయాణికుల బాధలు, దుస్థితిని గమనించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించి, ఆర్వోబీ వద్ద వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా మున్సిపల్ నిధులతో రోడ్డును తక్షణమే నిర్మించాలని మేయర్ కొలగాని శ్రీనివాస్ కోరారు. కేంద్ర మంత్రి సూచనను వెంటనే అమలు చేసేందుకు ముందుకువచ్చిన మేయర్ శ్రీనివాస్, రూ.28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులను కేటాయించి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గత నాలుగు రోజుల మేయర్ కొలగాని శ్రీనివాస్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా కేటాయించిన నిధులతో పనులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపాలు చోటుచేసుకోకుండా చూసేందుకు ఏకంగా అర్ధరాత్రి సమయంలోనూ స్వయంగా నిర్మాణ ప్రాంతానికి చేరుకున్నారు. పనులు పూర్తయ్యే వరకు మేయర్ కోలగాని శ్రీనివాస్ అక్కడే ఉండి దగ్గరుండి పర్యవేక్షించడం విశేషం. మేయర్ కోలగాని శ్రీనివాస్ తీసుకున్న ఈ చొరవ వల్ల స్వల్ప వ్యవధిలోనే తారు రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో తీగలగుట్టపల్లి పరిసర ప్రాంత ప్రజలతో పాటు కరీంనగర్ – చొప్పదండి వైపు వెళ్లే వాహనదారులకు ప్రయాణం అత్యంత సౌకర్యవంతంగా మారింది. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, నగరంలోని ప్రతి ప్రాంతంలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తామని మేయర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు.

# లాక్రోస్ విజేతలను ఘనంగా సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- - ఒక్కొక్కరికి 25వేల రూపాయల నగదు బహుమతి
- - ప్రయాణ ఖర్చులకు 1,76,000 రూపాయలు అందించిన మంత్రి
- - క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తుంది.



**హైదరాబాద్ సెప్టెంబర్ 4 జన తెలంగాణ**
మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన సౌత్ ఈస్ట్ కోస్ట్ లాక్రోస్ ఛాంపియన్‌షిప్--2026లో భారత మహిళా జట్టు కాంస్య పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన బీసీ గురుకుల విద్యార్థినులు పి. గోపిక, సంగీతలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సత్కరించి అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టులో ఆడి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, బీసీ గురుకులాలకు ఖ్యాతి తీసుకువచ్చిన విద్యార్థినులను మంత్రి పొన్నం ప్రభాకర్ శాలువాతో సత్కరించారు. తృతీయ బహుమతి సాధించి దేశ ప్రగతిని చాటినందుకు విద్యార్థులకు 25వేల రూపాయల నగదు బహుమతి, వారి ప్రయాణ ఖర్చులకు 1,76,000రూపాయలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రపంచంలోని అత్యుత్తమ క్రీడాకారులతో పోటీపడి భారత మహిళా జట్టు కాంస్య పతకం సాధించగా, అందులో బీసీ గురుకుల విద్యార్థినులు గోపిక, సంగీత భాగస్వామ్యం కావడం తెలంగాణకు గర్వకారణమన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సాహం అందిస్తుందని, ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి అన్నారు. క్రీడల్లో విద్యార్థినుల ప్రతిభను గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొన్నేందు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని మంత్రి అన్నారు. గోపిక, సంగీత ఐదో తరగతిలోనే బీసీ గురుకుల పాఠశాలలో చేరారని, వారిలో లాక్రోస్ క్రీడపై ఉన్న ఆసక్తి, ప్రతిభను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించామని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు తెలిపారు. ప్రస్తుతం వీరిద్దరూ బీసీ గురుకుల కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నారని, గతంలో కర్నూలు, చెన్నైలో జరిగిన సౌత్ జోన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వీరిద్దరూ బంగారు పతకాలు సాధించారని, ఆగ్రా, జమ్మూకశ్మీర్‌లో జరిగిన పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. తాజాగా మలేషియాలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించడం వారి క్రీడా ప్రతిభకు నిదర్శనమన్నారు. విద్యార్థినులకు క్రీడా శిక్షణ అందించిన లాక్రోస్ కోచ్‌లు పరమేశ్, ఆకాష్, ప్రిన్సిపాల్ శ్రీలతలను మంత్రి అభినందించారు.

# ఆ రెండు ప్యానెల్స్ చేయలేని పనులను నేను చేసి చూపిస్తా

- లేకుంటే రాజీనామా చేస్తా: నట్టి కుమార్



**జన తెలంగాణ సినిమా**
తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సభ్యుల సంక్షేమం, శ్రేయస్సు కోసం ఎనలేని కృషి చేస్తానని సీనియర్ ప్రొడ్యూసర్ నట్టి కుమార్ స్పష్టం చేశారు. కౌన్సిల్ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏ ప్యానెల్ తో సంబంధం లేకుండా ఇండిపెండెంట్లుగా నట్టి కుమార్ ట్రెజరర్ పోస్ట్ కు పోటీ చేస్తుండగా...ఆయన తనయుడు నట్టి క్రాంతి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ లోని తన సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నట్టి కుమార్ మాట్లాడుతూ, కౌన్సిల్ ఎన్నికల్లో మన ప్యానెల్, ప్రోగ్రెసివ్ ప్యానెల్ పోటీకి నిలబడ్డాయని, అయితే ఆ రెండు ప్యానెల్స్ చేయలేని పనులను తాను చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. మెడిక్లెయిమ్ హెల్త్ పాలసీకి సంబంధించి మన ప్యానెల్ కు చెందిన చదలవాడ శ్రీనివాసరావు ఇదివరకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారని, కోశాధికారి పోస్ట్ కు ఆయన తాజాగా పోటీ చేస్తుండటం విచిత్రంగా ఉందన్నారు. మన ప్యానెల్ వారికి భయంపట్టుకుని బండ్ల గణేష్ ని బతిమలాడుకున్నారు. గిల్డ్ వారిని బండ్ల గణేష్ నమ్మించి మోసం చేశాడు. అలాగే ప్రోగ్రెసివ్ ప్యానెల్ నుంచి స్రవంతి రవికిషోర్ పోటీలో ఉన్నారని, చార్టర్డ్ అకౌంటెంట్ గా ఆయన సమర్థుడే అయినా సభ్యుల సంక్షేమ కోసం చేసే పథకాలకు ఆయన సపోర్ట్ చేయకపోగా, అడ్డుపడతారని నట్టి కుమార్ ఆరోపించారు. తనతో పాటు తన కుమారుడు పోటీ చేస్తున్నామని చెప్పారు. సభ్యుల సంక్షేమమే తమ అజెండా అని, అందుకోసం చిరంజీవి, బాలయ్య బాబు, పవన్ కళ్యాణ్ వంటి పలువురు పెద్దల కాళ్ళు పట్టుకుని అయినా అమలు చేసి తీరుతామని ఆయన చెప్పారు. తమకు చిరంజీవి ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. ఇక మన ప్యానెల్ కమిటీ ఇప్పటివరకు తప్పుడు విధానాలు అవలంభించిందని ఆయన విమర్శించారు. మెడిక్లెయిమ్ హెల్త్ పాలసీ అమలు విషయంలో తమకు కావలసిన వారికి ఒక లెక్క, వేరే వాళ్లకు ఇంకో లెక్క అన్నట్లుగా వాళ్ళు వ్యవహరించారని అన్నారు. డబ్బు లెక్కలకు ఆ కమిటీ ఆడిటింగ్ చేయించదని, దేనికి వివరణ కావాలన్నా లేక తప్పుల గురించి నిలదీయాలన్నా ఆ కమిటీ వారికి ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ లను రెగ్యులర్ నిర్వహించే అలవాటే లేదని, దేనికీ అకౌంట్ బిలిటీ లేదని చెప్పారు. ఇక ప్రోగ్రెసివ్ ప్యానెల్ వాళ్లు గెలిచినా చేసేదేమి ఉండదని, రెగ్యులర్ గా సినిమాలు తీస్తూ...వాళ్ళు ఆ బిజీలో ఉండిపోతారన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. క్యాష్ లెస్ కార్డ్ విధానం ఇస్తామని చెప్పిన గిల్డ్ వాళ్లు దానిని ఇవ్వలేకపోయారని అన్నారు. లాస్ట్ టైమ్ తనను ఇండిపెండెంట్ గా గెలిపించారని, కోశాధికారిగా ఈ తడవ తనను గెలిపిస్తే 10 లక్షల మెడిక్లెయిమ్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని అమలులోకి తీసుకొస్తానని, అలాగే తగిన కార్యాచరణ ద్వారా డెత్ ఫండ్ రూ.10 లక్షలకు, పెన్షన్ 5 వేలకు పెంపుకు తీవ్రంగా కృషి చేసి, వాటిని కూడా అమలు పరుస్తానని చెప్పారు. ఒకవేళ తాను గెలిచిన ఆరు నెలలు లోగా వాటిని అమలులోకి తీసుకోరాలేకపోతే పదవికి రాజీనామా చేస్తానని నట్టి కుమార్ సవాల్ చేశారు. వాస్తవానికి రెండు ప్యానెల్స్ లోనూ అందరూ తనకు సన్నిహితులేనని, కానీ కౌన్సిల్ గొప్పది...సభ్యుల సంక్షేమం కోసమే తాను పోటీ చేయాలని గట్టిగా నిర్ణయించుకున్నానని ఆయన చెప్పారు. దాసరి శిష్యుడిగా, చిరంజీవి అభిమానిగా తాను ఎప్పటికీ తప్పు చేయనని, ఓటర్ లిస్ట్ లో దొంగ ఓట్లు ఉన్నాయని, దీనిపై విచారణ జరగాలని నట్టి కుమార్ డిమాండ్ చేశారు. గెలిచినా, ఓడినా నిర్మాతల కోసం తాను ఎల్లప్పుడూ పోరాటం చేస్తూనే ఉంటానని, ఇటీవల జీవో లో ఇచ్చిన 25 పర్సెంట్ ఆక్యుపెన్సీ, 5వ షో ఘనత తనదేనని నట్టికుమార్ స్పష్టం చేశారు.

# బాండ్ పేపర్లపై రాసిచ్చిన హామీలు ఏమయ్యాయి ?

- ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్న



ఈనాడు, మెదక్: రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులైనా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు 420 హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు దుయ్యబట్టారు. వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను ఎండగడుతూ మెదక్ జిల్లా కౌడిపల్లిలో గురువారం భారాస ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు హాజరై మాట్లాడారు. వంద రోజుల్లో నెరవేరుస్తామని ఇచ్చిన బాండ్ పేపర్ల హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుబీమాను బంద్ చేసి, రైతుబంధు ఎగ్గొట్టి రూ.29 వేల కోట్లు రేవంత్ సర్కారు లూటీ చేసిందని ఆరోపించారు. రుణమాఫీపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డికి సవాలు విసిరారు. కౌడిపల్లిలో అందరికీ రుణమాఫీ జరిగిందని తేలితే తాను రాజీనామా చేయడానికి సిద్ధమని, మాఫీ కాలేదని తేలితే రాజీనామా చేస్తారా అని ప్రశ్నించారు. ఇంజినీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అంటారా అని దుయ్యబట్టారు. రైతులకు చెందిన పట్టాభూములను నిషేధిత జాబితాలో చేర్చిన కాంగ్రెస్‌ను వచ్చే ఎన్నికల్లో అదే జాబితాలో వేయాలని కోరారు. రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు 77 సార్లు దిల్లీకి వెళ్లారని, వెయ్యి రోజుల్లో సుమారు 300 రోజులు అక్కడే ఉన్నారన్నారు. విమానం టికెట్లు దండగ తప్ప రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని, కాంగ్రెస్ పాలన కుట్రలు, కబ్జాలు, సెటిల్‌మెంట్లకే పరిమితమైందని హరీశ్ ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్--సంతోషిమాత ఆలయంలో వెలిచాల రాజేందర్‌రావు ప్రత్యేక పూజలు

**కరీంనగర్: సెప్టెంబర్ 4 జన తెలంగాణ**



నగరంలోని జ్యోతినగర్‌లో ఉన్న హనుమాన్--సంతోషిమాత ఆలయాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు రాజేందర్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంతోషిమాత ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన కరపత్రాన్ని రాజేందర్‌రావు ఆవిష్కరించారు. ఆలయ పునర్నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తూ అవసరమైన కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ధర్మారం వెంకటస్వామి, మాజీ కార్పొరేటర్ వాల రమణారావు, కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# 520 గ్రాముల గంజాయి పట్టివేత..



**హైదరాబాద్ సెప్టెంబర్ 4 జన తెలంగాణ**

ఎస్టిఎఫ్ డీ టీం నాచురల్ కేర్ హాస్పిటల్ ఎంఎంటీఎస్ స్టేషన్ ప్రాంతంలో కొజ్జా కృష్ణ కిషోర్ (29) వద్ద 520 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. గంజాయిని నిందితుని అమీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్టిఎఫ్ డి టీం సీఐ నాగరాజు తెలిపారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు 35 మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల ఎంపిక

**కరీంనగర్, సెప్టెంబర్ 4: జన తెలంగాణ**
2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు 35 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (ఇజూా) చైతన్య జైనీ గారు ప్రకటించారు. విద్యార్థుల అభ్యసన ఫలితాల మెరుగుదల, వినూత్న బోధనా పద్ధతుల అమలు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయడం, పాఠశాల అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించడం, ప్రభుత్వ విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం తదితర అంశాలలో విశేష ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైన 35 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించేందుకు ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇజూా శ్రీమతి చైతన్య జైనీ గారు తెలిపారు.
తేదీ: 5 సెప్టెంబర్, 2026
సమయం: ఉదయం 11:00 గంటలకు
వేదిక: కలెక్టరేట్ ఆడిటోరియం, కరీంనగర్
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ఎంపికైన 35 మంది ఉపాధ్యాయులకు ఇజూా శ్రీమతి చైతన్య జైనీ గారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**పెద్దపల్లి: సెప్టెంబర్ 4 జన తెలంగాణ**
శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గాయత్రి విద్యానికేతన్‌లో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీకృష్ణుని విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కరస్పాండెంట్ రజనీ దేవి విద్యార్థులకు శ్రీకృష్ణుని జన్మ విశిష్టత, కృష్ణ తత్వం, ఆయన బోధించిన ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను వివరించారు. 6వ, 7వ, 2వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 1వ తరగతి విద్యార్థిణ. సాయి శ్రీమాన్ జగన్నాథ స్వామి వేషధారణలో అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాడు. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం ఆద్యంతం ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో సాగింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, శ్రీకృష్ణుని జీవితం, బోధనలు పరిచయం అవుతాయని, భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 05, 2026

# తలకాయ ఉన్నోడు ఇంటర్మీడియేట్ విద్య తీసేయాలని అనడు

- ఇంటర్ విద్య బలంగా ఉంది.. దాని జోలికి వెళ్లొద్దు
- సీఎం ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గు పడుతడు
- ఇంటర్ విద్య విధానం తీసేయాలకోవడం అంటే కొరివితో తలగొక్కునట్టే
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : సెప్టెంబర్ 4 జన తెలంగాణ
మెడకాయ మీద తలకాయ ఉన్నోడు ఎవరు కూడా ఇంటర్మీడియేట్ విద్య విధానం తీసేస్తామని అనుకోరని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఇంటర్ విద్య విధానంపై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే తుగ్లక్ కూడా సిగ్గుపడతాడని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఇంటర్ విద్య జేఏసీ ఆధ్వర్యంలో నాంపల్లిలోని మీడియా అకాడమీలో శుక్రవారం నిర్వహించిన సేవ్ ఇంటర్ ఎడ్యుకేషన్ జంగ్ సైరన్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశంలోనే మన ఇంటర్ విద్య నంబర్ వన్ గా ఉందన్నారు. అలాంటి ఇంటర్ బోర్డును తీసేయాలనుకోవడం అంటే కొరివితో తలగొక్కునట్టేనని చెప్పారు. ఇంటర్ విద్య విధానం తీసేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

### తుగ్లక్ కూడా సిగ్గు పడుతడు
ఇంటర్మీడియేట్ విద్యను తీసేయాలన్న ముఖ్యమంత్రి నిర్ణయాన్ని చూసి తుగ్లక్ కూడా సిగ్గుపడుతాడని అన్నారు. పిచ్చి పనులు చేసే పాలకుడిని తుగ్లక్ అంటుంటారు, ఇక నుంచి రేవంత్ రెడ్డి అనాల్సి వచ్చేలా ఉందని ఎద్దేవా చేశారు. కీలకమైన నిర్ణయాలు తీసుకునే ముందు మేధావులు, సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్స్ తో మాట్లాడాలని సూచించారు. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటే బెడిసి కొడుతుందని అన్నారు. మీటింగ్ లో సడన్ గా నిర్ణయం తీసుకొని ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియేట్ అడ్మిషన్లు ఉండవని సీఎం అంటారని... ఆ తర్వాత రెండు రోజులకే




ఇంటర్ బోర్డు అడ్మిషన్ల ప్రక్రియను ప్రకటించిందని గుర్తు చేశారు. అంటే ముఖ్యమంత్రి మాటకు ఎంత విలువ ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సీఎం పదవికి ఉన్న డిగ్నిటీని కాపాడాలని రేవంత్ రెడ్డికి సూచించారు.

### ముఖ్యమంత్రి మాటలు వింటే భయమవుతుంది
సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే భయమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ విద్య వేస్ట్, ఐటీఐ, పాలిటెక్నిక్ తీసేస్తామని ముఖ్యమంత్రి అనడం సరికాదన్నారు. వైట్ కాలర్ జాబ్ లు వదిలేసి బ్లూ కాలర్ జాబ్ లు వెతుక్కోవాలని సీఎం సూచించటం ఏంటనీ ప్రశ్నించారు. ప్రభుత్వ లక్ష్యం హిమలయాలంత ఉన్నతంగా ఉండాలే తప్ప... పాతాళం మాదిరిగా ఉండొద్దని సూచించారు. ఉద్యోగాలిచ్చే వ్యాపారులను తయారు చేసే లక్ష్యం దిశగా ప్రభుత్వం పని చేయాలన్నారు. మన ఇంటర్మీడియేట్ బోర్డు దేశంలోనే నంబర్ వన్ గా ఉందని చెప్పారు. ఇలాంటి సంస్థను మరింత పటిష్టం చేయాలే తప్ప తీసేయాలనుకోవడం సరికాదన్నారు. ఇంటర్మీడియేట్ విద్య పటిష్టంగా ఉండడంతోనే ప్రపంచంలోని ప్రఖ్యాత కంపెనీల్లో ఉన్న ఇంజనీర్లలో తెలుగువాళ్లే ఎక్కువ ఉన్నారని చెప్పారు. ఇంటర్మీడియేట్ విద్య ద్వాకరా ప్రయోజనం పొందిన వ్యక్తుల్లో తాను ఒకరినని కవిత చెప్పారు.

### కొరివితో తలగొక్కున్నట్టే
ఇంటర్మీడియేట్ విద్యను తీసేయాలనుకోవడం కొరివితో తలగొక్కునట్లేనని హెచ్చరించారు. ఇప్పుడున్న ఇంటర్ విద్యతో ఎలాంటి సమస్య లేదని దాని జోలికి వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ ఏడాది మాత్రమే ఇంటర్మీడియేట్ ఉంటుందని వచ్చే ఏడాది నుంచి ఇంటర్ విద్య ఉండకపోవచ్చని సీఎం చెబుతున్నారని గుర్తు చేశారు. ఇంటర్ విద్య లేదంటే విద్యార్థుల తల్లితండ్రులే ఈ ప్రభుత్వానికి బుద్ది చెబుతారని అన్నారు. ఇంటర్ విద్య ను కాపాడుకోవాల్సిన అవసరముందని, ఈ విషయంలో ఇంటర్ విద్య జేఏసీతో కలిసి పనిచేస్తామన్నారు.

### పొలిటికల్ విల్ ఉంటే ఉచిత విద్య, వైద్యం సాధ్యమే
విద్యా కమిషన్ పేరుతో ఈ ముఖ్యమంత్రి మూడేళ్లు వృథా చేశారని మండిపడ్డారు. విద్యా కమిషన్ చేసిన సూచనల్లో టెస్టెడ్, ట్రెయిన్డ్, ఫెయిల్డ్ సూచనలున్నాయన్నారు. వాటిని కూడా సీఎం పట్టించుకోలేదని చెప్పారు. అలాంటప్పుడు కమిషన్ పేరుతో ఎందుకు సమయం వృథా చేశారని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ కేకే కమిషన్ పేరుతో మరింత సమయం వృథా చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వానికి ఇంకా రెండేళ్ల సమయం మాత్రమే ఉందని, కేకే కమిషన్ నివేదిక ఎప్పుడు వస్తుంది? ఎప్పుడు దాన్ని అమలు చేస్తారని కవిత ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలకు ఉచిత వైద్య, వైద్యం అందిచాలన్నది తమ సంకల్పమని చెప్పారు. అందుకోసం బడ్జెట్ సరిపోతుందా అని చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తున్నారని.. కానీ అది సాధ్యమేనని స్పష్టం చేశారు. ఎన్నో కమిటీల్లో ఉండి ప్రపంచం మొత్తం తిరిగి అధ్యయనం చేసిన వ్యక్తిగా, 20 ఏళ్లు ప్రజా జీవితంలో ఉన్న అనుభవంతో తాను ఈ మాట చెబుతున్నానన్నారు. రాష్ట్రానికి ఏటా వస్తున్న రూ. 2 లక్షల కోట్ల ఆదాయంలో లక్ష కోట్లు విద్య, వైద్యం కోసం కేటాయిస్తే ఇది సాధ్యమేనని చెప్పారు. పొలిటికల్ విల్ ఉంటే ప్రజలకు ఉచిత విద్య, వైద్యం కచ్చితంగా ఇవ్వవచ్చన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటాలను ప్రజలు స్వాగతిస్తున్నారు

- మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీష్ రెడ్డి

హైదరాబాద్ సెప్టెంబర్ 4 జన తెలంగాణ
కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలపై బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న పోరాటాలను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు .
రేవంత్ రెడ్డి 1,000 రోజుల పరిపాలనలో మహిళా మంత్రిని బర్తరఫ్ చేయడం సాధించిన ఘనతలిఅని తెలిపారు కొండా సురేఖను బర్తరఫ్ చేశారు.కానీ కొండా సురేఖ కుమార్తె లేవనెత్తిన అంశాలపై చర్చ ఏది...?
కాంట్రాక్టర్లు,పారిశ్రామిక వేత్తలను భయపెడుతున్నారని కొండా సురేఖ కుమార్తె చెప్పిందనీ దోపిడీ సొమ్మును పంచుకోవడంలో ప్రజల ముందు కాంగ్రెస్ దొరికింది50 కోట్లకు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పదవి కొనుకున్నారని ప్రస్తుత మంత్రి మాట్లాడారనీ వెల్లడించారు కుంతియాకు 25 కోట్లు ఇచ్చారని,కె.సి.వేణు గోపాల్ కు మూటలు పంపుతున్నారని కాంగ్రెస్ నేతలు మాట్లాడారుకేసీఆర్ ధరణి తీసుకువస్తే కొంతమంది లంచగొండి అధికారులు కాంగ్రెస్ వాళ్ళతో మాట్లాడించారన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి తీసివేసి భూ భారతి అనే పేరుతో భూ హారతి చేస్తున్నారు.హైదరాబాద్,రంగారెడ్డి చుట్టూ పైరవీకారులు తయారు అయ్యారన్నారు ల.కొంతమంది ఎమ్మెల్యేలు మంత్రి వద్దకు వస్తే వారిని వెళ్లగొట్టి భూ యజమానులతో రెవిన్యూ మంత్రి సెటిల్ మెంట్స్ చేసుకుంటున్నారు
మంత్రుల వద్ద సైతం కమీషన్లు రేవిన్యూ మంత్రి వసూలు చేస్తున్నారనీ ధ్వజమెత్తారు.
కాంగ్రెస్ పార్టీలోకి పతనం మొదలయింది
వరంగల్ జిల్లా కాంట్రాక్టులు,హైదరాబాద్ భూములు,పారిశ్రామిక వేత్తల వద్ద డబ్బుల వసూళ్ల కాడ పంచాయతీ స్టార్ట్ అయింది
క్రిష్ణా,గోదావరిలో దుర్మార్గంగా తెలంగాణ నీళ్లను ఏపీ దోచుకుంటుందనీ మండిపడ్డారు
పైన చంద్రబాబు అక్కరకు వస్తారని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడు నడుపుతున్నారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారనీ ఆరోపించారు
ఏపీ కోసం తెలంగాణ ప్రభుత్వం నడుస్తోందనీ బీటీపీఎస్,యాదాద్రిలో విద్యుత్ ఉత్పత్తిని తగ్గించారు
సింగరేణి బొగ్గును మాత్రమే వాడతామని కేసీఆర్ తెగేసి చెప్పారనీ గుర్తు చేశారు
కాంగ్రెస్ వెయ్యి రోజులు ప్రజలను ద్రోహం,మోసం చేసిందన్నారు కాంగ్రెస్ అంతర్గత సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోందన్నారు
గోదావరి,కృష్ణాలో మనకు నీళ్లు వచ్చాయి.కృష్ణాలో మన హక్కులను కాపాడుకోవాలి.అసలు బర్తరఫ్ సీఎం రేవంత్ రెడ్డిని చేయాలనీ కొండా సురేఖ,కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
కొండా సురేఖ మాకు టచ్ లో లేదనీ
సుస్మిత వ్యాఖ్యల వెనుక అవినీతి అనకొండ ఉందనీ తెలిపారు కొండా సుస్మిత వ్యాఖ్యల వెనుక మేము ఉంటే కోమటి రాజగోపాల్ రెడ్డి వెనుక ఎవరు ఉన్నారు
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో రైడ్ పై ఈడీ ఎందుకు ప్రకటన చేయలేదనీ వెల్లడించారు
చంద్రబాబు దీవెనలు సీఎం రేవంత్ రెడ్డికి,తెలంగాణ మంత్రులకు ఉంది
పొంగులేటికి రాజకీయ ఓనమాలు తెలియవనీ పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కేసు వేసింది బిఆర్ఎస్
పొంగులేటికి పొంగు ఎక్కువ అయిందనీ పేర్కొన్నారు
రేవంత్ రెడ్డికి అభివృద్ధి, శంఖుస్థాపనలు అంటే తెలుసా
రేవంత్ రెడ్డి దోపిడీని అడ్డుకుంటున్నాము ఎథిక్స్ కమిటీకి ఎథిక్స్ ఉండాలి అమ్ముడు పోయిన ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం మాట్లాడారో దాని పైన ఎథిక్స్ కమిటీ విచారణ చేయాలన్నారు (ఈ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ,బీ ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు ,బీ ఆర్ ఎస్ నేత నంద్యాల దయాకర్ రెడ్డి పాల్గొన్నారు )

# రోజుకు 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

- అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు సింగరేణి సీఎండీ
- డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశం

హైదరాబాద్ సెప్టెంబర్ 04 , జన తెలంగాణ
పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇంధన సరఫరా ఒప్పందం గల థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గ సరఫరా చేయడానికి సింగరేణిలో రోజుకు 1.9 లక్షల టన్నుల బొగ్గ ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో నుంచి ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో శుక్రవారం బొగ్గ ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర బొగ్గ మంత్రిత్వ శాఖ, అలాగే రాష్ట్ర ఇంధన శాఖ వారు థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గనుఅందించాలంటూ, సమీక్షలు నిర్వహించి లక్ష్యాలను నిర్దేశిస్తున్నారని, దేశ ఇంధన భద్రత రీత్యా తగినంత బొగ్గను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ బొగ్గ ఉత్పత్తి సంస్థల పైన ఉంది కాబట్టి సింగరేణి కూడా శక్తి వంచన లేకుండా కృషిచేసి బొగ్గ ఉత్పత్తి, రవాణా పెంచాలని ఆదేశించారు. ఈ క్రమంలో ఆయన ఏరియాల వారీగా ఇప్పటివరకు ఇవ్వబడిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఆగస్టు 31వ తేదీ నాటికి ఈ ఆర్థిక సంవత్సరంలో ఐదు నెలల కాలం పూర్తి కాగా సింగరేణి సంస్థ 253 లక్షల టన్నుల బొగ్గను రవాణా చేసిందని,




దీనిలో 90% పైగా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయడం జరిగిందని అధికారులు వివరించారు, కాగా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు తగు ప్రణాళికలు రూపొందించుకోవాలని సంస్థ సీఎండీ స్పష్టం చేశారు.నైనీ బొగ్గ గని నుండి సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి మొదటి రైల్వే రేకుతో బొగ్గ సరఫరా చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంపై దామరచర్ల లోని యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రానికి మరొక రేకు ఇటీవల సరఫరా చేశామని, ఇకముందు కూడా రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ నైనీ బ్లాక్ నుండి బొగ్గను రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయటం జరుగుతుందని ఆయన వివరించారు. బొగ్గ ఉత్పత్తి, రవాణాతోపాటు ఓవర్ బర్డెన్ తొలగింపు పై కూడా ఛైర్మన్ సమీక్షించారు. ఆగస్టు నెలాఖరి వరకు ఆఫ్ లోడింగ్ ద్వారా 1,315 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించడం జరిగిందని, అయితే ఇచ్చిన లక్ష్యాలలో ఇది 95 శాతం మాత్రమే కనుక నూరు శాతం పైబడి ఓవర్ బర్డెన్ తొలగించడానికి ఆఫ్ లోడింగ్ ఏజెన్సీ లను సమాయత్తం చేయాలని ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టిన ఈ సమయం ఉత్పత్తికి అనుకూలంగా ఉంది కనుక రోజువారీ లక్ష్యాలను దాటి బొగ్గ ఉత్పత్తి సాధించాలని, రైల్వే విభాగం వారితో సమన్వయం జరుపుతూ నూరు శాతం పైబడి బొగ్గ రవాణా సాధించాలన్నారు. రక్షణా ప్రమాణాలు పాటిస్తూ తగిన నాణ్యత గల బొగ్గను సరఫరా చేయడానికి పై అధికారుల నుండి కింది వరకు సమష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్. వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎమ్. తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ ఒ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, కార్పొరేట్ జనరల్ మేనేజర్లు మరియు అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# రూ. 9 లక్షల విలువ చేసే హెరాయిన్ పట్టివేత..

## వెస్ట్ బెంగాల్ నుంచి దిగుమతి.

### గ్రాము కు రూ.10 వేల చొప్పున అమ్మకాలు..

హైదరాబాద్ సెప్టెంబర్ 4 జన తెలంగాణ
అద్దె గదిలో ఫెరాయి అమ్ముతూ పట్టుబడిన నిందితుడు.
వెస్ట్ బెంగాల్ కు చెందిన అను ఎస్.కె అనే వ్యక్తి మేస్త్రి గా ఉపాధి కోసం హైదరాబాద్ కి వచ్చాడు.
హైటెక్ సిటీ ప్రాంతాల్లో భవన నిర్మాణంలో పనిచేస్తున్న సందర్భంగా పరిచయమైన సాఫ్ట్వేర్ ఇంజనీర్లకు అవసరమైన ఇరాన్ సప్లై కోసం అంగీకరించి గత ఐదు సంవత్సరాలుగా వెస్ట్ బెంగాల్లో తక్కువ ధరకు లభించే హీరోయిన్ తీసుకొని వచ్చి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు సిల్వర్ కవర్లో ఒక్కొక్క గ్రామ చొప్పున ప్యాక్ చేసి రూ.ఐదు వేల నుంచి రూ. పదివేల డిమాండ్ కనుగుణంగా అమ్మకాలు జరుపుకుంటూ ఉన్నాడు.. ఈ సమాచారం అందుకున్న ఎస్టిఎఫ్ సి టీం సీఐ వెంకటేశ్వర్లు సిబ్బంది కలిసి డిఎస్పి తులా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రూ.9. లక్షల విలువ చేసే 91 గ్రాముల హెరాయిన్ ను పట్టుకున్నారు.పుప్పాలగూడ నర్సింగ్ విలేజ్ గండిపేట ప్రాంతంలో రూమును అద్దెకి తీసుకొని అమ్మకాలు హెరాయిన్ అమ్మకాలు జరుపుతుండగా ఎస్ టి ఎఫ్ టీం నిందితుడు ఇంట్లో పట్టుకున్నారు.నిందితున్ని, హెరాయిన్ ను గండిపేట ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు

# కొండా సురేఖ తీరు ఆక్షేపణీయం.. అందుకే ఆమెపై చర్యలు: మహేశ్‌కుమార్ గౌడ్



హైదరాబాద్: కొండా సురేఖ (ఖశీఅఖ ూబతీవఎఖ్తు) తీరు ఆక్షేపణీయంగా ఉండటంతోనే ఆమెపై కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) అధిష్ఠానం చర్యలు తీసుకుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్‌లో ప్రజాస్వామిక స్వేచ్ఛ ఉంటుందని.. అయితే క్రమశిక్షణ విషయంలోనూ పార్టీ అంతే కఠినంగా ఉంటుందని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. “కొండా సురేఖ కాంగ్రెస్‌లో కొనసాగుతానని చెప్పారు. పార్టీలో ఉంటే తప్పకుండా అవకాశం ఇస్తాం. గురువారం కొండా సురేఖ ఆవేశం, ఆవేదనతో మాట్లాడారు. ఇకపై అలా మాట్లాడకూడదని సూచిస్తున్నా. పార్టీలో ఎవరికైనా ఇబ్బందులుంటే నేరుగా పీసీసీ అధ్యక్షుడి వద్దకు వచ్చి చెప్పుకోవచ్చు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్, పార్టీ ప్రధాన కార్యదర్శి, అధిష్ఠానాన్ని కలవచ్చు. తమ ఆవేదన వ్యక్తం చేయొచ్చు. అంతేకానీ ఇష్టారాజ్యంగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ సహించదు. అదే సంకేతాన్ని గురువారం ఇచ్చింది. కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరం.. అయితే ఆమె తీరు ఆక్షేపణీయంగా ఉండటంతోనే అధిష్ఠానం చర్యలు తీసుకుంది. ఏ కాంగ్రెస్ నాయకుడైనా హద్దులు దాటి మాట్లాడితే చర్యలు తప్పవు” అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి తీసుకోం: ఆ ప్రచారం



నమ్మొద్దు.. బిగ్ అప్‌డేట్‌పై స్పందించిన కొండా సురేఖ
“పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి తీసుకునేది లేదని చాలా మంది నేతలకు ఇప్పటికే చెప్పాం. కొండా సురేఖను కూడా పార్టీలోకి తీసుకోం. బీఆర్ఎస్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దరఖాస్తు చేసినా ఆయన్ను తీసుకునేది లేదు. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి సోదరులు బీఆర్ఎస్‌లోకి వస్తామంటే పార్టీ తిరస్కరించింది. రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తే డబ్బులకు అమ్ముడుపోయినట్టే. ఆరోపణలు చేసింది కొండా సురేఖ కాదు.. ఆమె కుమార్తె. గతంలో రాజగోపాల్‌రెడ్డితో పాటు చాలా మంది నేతలు నేరుగా పార్టీపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్‌లను తప్పుబట్టారు” అని జగదీశ్‌రెడ్డి అన్నారు.

# నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో సీఎం రేవంత్ పర్యటన



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి (=వఝుత్‌ష్ట్ర =వసనఎ) నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటించారు. నారాయణపేట జిల్లా మద్దూరులో ప్రభుత్వం కొత్తగా నిర్మిస్తున్న సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల పనులను సీఎం పరిశీలించారు. పాఠశాల నిర్మాణ ప్రణాళికలను పరిశీలించి ప్రాంగణమంతా కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు. భూములిచ్చిన రైతులతో మాట్లాడారు. ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానికులతో మాట్లాడి వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఆ తర్వాత వికారాబాద్ జిల్లా హకీంపేట చేరుకున్న సీఎం.. విద్యా హబ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శనివారం సెప్టెంబర్ 05, 2026

# నిద్రలో చెమటలు పడుతున్నాయా? కారణం ఇదే కావచ్చు!



**రాత్రిపూట నిద్రలో చెమట పడడం చాలామందిలో కనిపించే సమస్యే. గది వేడిగా ఉండటం, ఎక్కువ దుప్పట్లు కప్పుకోవడం లేదా రోజంతా శారీరక శ్రమ చేయడం వల్ల చెమట పడడం సాధారణమే. కానీ వాతావరణం చల్లగా ఉన్నా.. ఫ్యాన్, ఏసీ పనిచేస్తున్నా నిద్రలో పదేపదే విపరీతంగా చెమట పడుతుంటే మాత్రం కారణాన్ని తెలుసుకోవడం అవసరం. కొన్ని సందర్భాల్లో ఇది శరీరంలో జరుగుతున్న మార్పులకు లేదా ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చని నిపుణులు చెబుతున్నారు.**

## థైరాయిడ్ సమస్యలు



థైరాయిడ్ గ్రంథి శరీర జీవక్రియను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది అవసరానికి మించి చురుగ్గా పనిచేస్తే హైపర్‌థైరాయిడిజం సమస్య వస్తుంది. ఈ పరిస్థితిలో శరీరం ఉష్ణోగ్రతను తట్టుకోవడం కష్టంగా మారి ఎక్కువగా చెమట పట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా రాత్రివేళల్లో చెమటలు పట్టడం కూడా ఈ సమస్య లక్షణాల్లో ఒకటిగా ఉండొచ్చు.

## ఒత్తిడి, ఆందోళన కూడా కారణమే



ఎక్కువ ఒత్తిడి, ఆందోళనకు గురైనప్పుడు శరీరంలో కొన్ని మార్పులు చోటు చేసుకుంటాయి. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగం పెరగడం, కండరాలు బిగుసుకుపోవడం వంటి లక్షణాలతో పాటు చెమట కూడా పట్టవచ్చు. మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉన్న సమయంలో నిద్రలోనూ చెమటలు పట్టే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## మెనోపాజ్ సమయంలో



**ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన మహిళల్లో రాత్రిపూట అకస్మాత్తుగా చెమటలు పట్టడం కనిపిస్తే మెనోపాజ్ దశకు సంబంధించిన మార్పులు కూడా కారణం కావచ్చు. ఈ సమయంలో ముఖం, మెడ, ఛాతీ ప్రాంతాల్లో ఒక్కసారిగా వేడి అనిపించడం, ఆ వెంటనే చెమట పట్టడం వంటి సమస్యలు ఎదురవుతాయి.**

## కొన్ని మందులతోనూ చెమటలు



**కొన్ని రకాల మందులు వాడుతున్నప్పుడు కూడా రాత్రిపూట చెమటలు పట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా కొన్ని యాంటిడిప్రెసెంట్లు, మధుమేహానికి ఉపయోగించే మందులు, స్టిరాయిడ్లు, ఎసిటామినోఫెన్, ఆస్పిరిన్, రక్తపోటు మందులు ఇందుకు కారణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. మందులు వాడుతున్న తర్వాతే ఈ సమస్య మొదలైతే వైద్యులను సంప్రదించి వివరాలు చెప్పాలి.**

నిద్రలో చెమటలు పడుతున్నాయా? కారణం ఇదే కావచ్చు!
ఈ జాగ్రత్తలు పాటించండి

గది వాతావరణం: రాత్రిపూట చెమటలు తగ్గించుకోవడానికి పడుకునే గదిని చల్లగా, గాలి ప్రసరణ ఉండేలా చూసుకోవాలి.

ఆహారపు అలవాట్లు: నిద్రకు ముందు కేఫిన్, ఆల్కహాల్, ఎక్కువ కారంగా ఉండే ఆహారాన్ని తగ్గించడం ఉపయోగపడవచ్చు.

మెనోపాజ్ జాగ్రత్తలు: మెనోపాజ్ దశలో ఉన్న మహిళలు ఆహారపు అలవాట్లపై శ్రద్ధ పెట్టాలి.

ఆరోగ్యకర జీవనశైలి: బరువును నియంత్రణలో ఉంచుకోవడం, పోషకాహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగ్గా నిర్వహించుకోవచ్చు.

వైద్యుల సలహా: ఏదైనా మందు వాడిన తర్వాతే రాత్రిపూట చెమటలు పడుతున్నట్లు అనిపిస్తే.. ఆ మందును స్వయంగా ఆపకుండా వైద్యులను సంప్రదించాలి.

మానసిక ప్రశాంతత: ఒత్తిడి, ఆందోళన తగ్గించుకునేందుకు నచ్చిన పనులకు సమయం కేటాయించడం, తగినంత విశ్రాంతి, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం సహాయపడుతుంది.


గుర్తుంచుకోండి: రాత్రిపూట చెమటలు పడటం నిర్లక్ష్యం చేయకూడదు. ఇది చిన్న కారణాల వల్ల కావచ్చు, కానీ కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు; లక్షణాలు ఎక్కువగా ఉంటే వైద్యుడిని సంప్రదించడం అత్యవసరం.

**గుర్తుంచుకోండి**

రాత్రిపూట చెమటలు పడటం నిర్లక్ష్యం చేయకూడదు. ఇది చిన్న కారణాల వల్ల కావచ్చు,
కానీ కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చు. లక్షణాలు ఎక్కువగా ఉంటే వైద్యుడిని సంపధించడం అత్యపసరం.

# కిడ్నీలకు ఆహార రక్ష!

**కిడ్నీల కోసం ఆహారంపై శ్రద్ధ అవసరం**
**ప్రొటీన్‌ను పరిమితంగా తీసుకోవాలి**
**ఉప్పు, సోడియం తగ్గించాలి**
**కూల్‌డ్రింక్స్, సోడాలకు దూరంగా ఉండాలి**
**ద్రవాలు డాక్టర్ సూచన మేరకే తీసుకోవాలి**
**పొటాషియం అధిక ఆహారం తగ్గించాలి**
**ఫాస్ఫరస్ మోతాదును నియంత్రించాలి**
**పచ్చళ్లు, సాస్‌లు, చిప్స్ తగ్గించాలి**
**నూనె, నెయ్యి, వెన్న తగ్గించాలి**
**వేపుళ్లకు దూరంగా ఉండాలి**
**విటమిన్లు, ఐరన్ అవసరాన్ని పరీక్షలతో గుర్తించాలి**
**డాక్టర్ సలహాతో వ్యాయామం చేయాలి**
**కిడ్నీ, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**



ఏదైనా జబ్బుందనగానే మనదగ్గర అడిగే మొదటి ప్రశ్న 'పథ్యమేంటి?' అనే. మధుమేహం, గుండెజబ్బుల మాదిరిగానే దీర్ఘకాల కిడ్నీ జబ్బు (సీకేడీ) విషయంలోనూ ఇది తప్పనిసరి. కిడ్నీలు చేసే ప్రధానమైన పని రక్తాన్ని శుద్ధి చేసి, మూత్రాన్ని తయారు చేయటం. దీని ద్వారా వ్యర్థాలను బయటకు పంపటం. కిడ్నీల పనితీరు తగ్గితే ఈ ప్రక్రియ కుంటుపడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో కిడ్నీలపై మరింత భారం పడితే ఇంకాస్త త్వరగా విఫలమయ్యే ప్రమాదముంది. ఇక్కడే మందులు, చికిత్సలతో పాటు పథ్యం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ఆహార పరంగా చిన్న చిన్న మార్పులు చేసుకున్నా పెద్ద ఫలితమే కనిపిస్తుంది. తినే ఆహారం, తాగే పానీయాలు కిడ్నీల మీద నేరుగా ప్రభావం చూపుతాయి మరి.

కిడ్నీ జబ్బు నియంత్రణలో ప్రొటీన్, పాస్ఫరస్, పొటాషియం, సోడియం, ద్రవాలు చాలా ముఖ్యం. ఈ ఐదూ ఏం తింటున్నాం? ఏం తాగుతున్నాం? అనే వాటితో నేరుగా ముడిపడి ఉంటాయి. కాబట్టి దీర్ఘకాల కిడ్నీ జబ్బు గలవారికి ఆహారం మీద ప్రత్యేక శ్రద్ధ తప్పనిసరి. దీని విషయంలో జాగ్రత్త వహిస్తే కిడ్నీల మీద పడే భారాన్ని తగ్గించుకోవచ్చు. జబ్బు త్వరగా ముదరకుండా, దుష్ప్రభావాలు ముంచుకురాకుండా చూసుకోవచ్చు. కిడ్నీలు దెబ్బతిన్నవారికి రక్తపోటు పెరగటం, గుండెపోటు, గుండె వైఫల్యం వచ్చే అవకాశాలు ఎక్కువ. కొన్ని పదార్థాలు.. ముఖ్యంగా ఉప్పుతో రక్తపోటు పెరిగే ప్రమాదముంది. ఇది కిడ్నీలకు హాని చేస్తుంది. ఆహార నియంత్రణతో కిడ్నీ, గుండె రెండింటినీ కాపాడుకోవచ్చు. మిగతా అవయవాలూ బాగుంటాయి. మొత్తంగా ఆరోగ్యమూ మెరుగవుతుంది. హాయిగా జీవించటం సాధ్యమవుతుంది.

### ప్రొటీన్ తగ్గించటం ముఖ్యం

కండరాలు, ఎముకలు, అనుసంధాన కణజాలాలు, లోపలి అవయవాలు ఆరోగ్యంగా ఉండటానికి ప్రొటీన్ అత్యవసరం. ఇన్‌ఫెక్షన్లతో పోరాడటానికీ ఇది తోడ్పడుతుంది. చిక్కేంటంటే– ప్రొటీన్ విచ్ఛిన్నమయ్యే క్రమంలో వ్యర్థాలు పుట్టుకురావటం. వీటిని కిడ్నీలే తొలగించాల్సి ఉంటుంది. అవసరానికి మించి ప్రొటీన్ తీసుకుంటే రక్తంలో వ్యర్థాలూ ఎక్కువగా పోగవుతాయి. ఇవి కిడ్నీల మీద అదనపు భారం పడేలా చేస్తాయి. కాబట్టి కిడ్నీ జబ్బు గలవారు ఆహారంలో ప్రొటీన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు గానీ తగ్గించటం మంచిది. కిడ్నీ జబ్బు దశ, శరీర బరువు, మధుమేహం, కాలేయ జబ్బు వంటి ఇతరత్రా సమస్యలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని దీన్ని పరిమితం చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ఆహార నిపుణుల సూచనలు కీలకం. ఇంటర్నెట్‌లో చూసో, ఎవరో చెప్పారనో ఎవరికివారు సొంతంగా నిర్ణయాలు తీసుకోవటం ప్రమాదకరం.

మాంసాహార ప్రొటీన్ కన్నా శాకాహార ప్రొటీన్ మంచిది. కంది, మినప, పెసర, శనగ వంటి పప్పులు.. రాజ్మా, సోయాబీన్స్ వంటి వాటితో ప్రొటీన్ దండిగా లభిస్తుంది. మాంసాహారులైతే కొవ్వు తక్కువగా ఉండేవి ఎంచుకోవాలి. గుడ్డు, స్కిన్‌లెస్ చికెన్, చేపల వంటివి మితంగా తినొచ్చు. మాంసం, మాంసం ఉత్పత్తులు తగ్గించుకోవాలి.

### ఫాస్ఫరస్ మీద కన్ను

దెబ్బతిన్న కిడ్నీలు రక్తంలోని ఫాస్ఫరస్‌ను అంత సమర్థంగా తొలగించలేవు. అందుకే కిడ్నీజబ్బు గలవారిలో ఫాస్ఫరస్ ఎక్కువగా ఉంటుంది. ఇది మరీ పెరిగితే ఇబ్బందికరంగా పరిణమిస్తుంది. ఒంట్లో క్యాల్షియం, ఫాస్ఫరస్ మోతాదుల సమతుల్యత దెబ్బతిని, ఎముకలు బలహీన పడతాయి. రక్తనాళాల్లో క్యాల్షియం చేరి, గట్టిపడి పూడికలుగా ఏర్పడొచ్చు. దీంతో ఆయా అవయవాలకు రక్త ప్రసరణ తగ్గుతుంది. దీంతో గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాద ముంటుంది. కొన్నిసార్లు చర్మం

**దురద పెట్టొచ్చు.**

ఫాస్ఫరస్ సహజంగా పాలు, పెరుగు, చీజ్, బటర్, పొట్టుతీయని ధాన్యాలతో లభిస్తుంది. పప్పులు, మాంసం వంటి వాటిల్లో ప్రొటీన్‌తో పాటు ఫాస్ఫరస్ కూడా ఉంటుంది. కాబట్టి మాంసా హారమైనా, శాకాహారమైనా జాగ్రత్త అవసరం. రక్తంలో ఫాస్ఫరస్ మోతాదులను బట్టి ఏయే పదార్థాలు ఎంతెంత తినాలో నిర్ణయించుకోవాల్సి ఉంటుంది.

ఆహార పదార్థాల్లోని ఫాస్ఫరస్‌ను శరీరం సగమే శోషించుకుంటుంది. వీటితో పెద్దగా ఇబ్బంది ఉండక పోవచ్చు. కానీ ఫాస్ఫోరిక్ ఆమ్లం కలిపి తయారుచేసే కూల్‌డ్రింక్స్‌లోని ఫాస్ఫరస్‌ను శరీరం పూర్తిగా తీసుకుంటుంది. కాబట్టి కూల్‌డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్, సోడాల వంటివి అసలే తాగొద్దు.

### ఉప్పు మితంగా

ఉప్పులోని సోడియం మూలంగా శరీరంలో నీరు ఎక్కువగా చేరుతుంది. దీంతో బరువూ పెరుగుతుంది. అంతేకాదు, నీటితో పాటు రక్తం మోతాదూ పెరగటం వల్ల గుండె మీద ఎక్కువ భారం పడుతుంది. దీంతో రక్తపోటూ పెరుగుతుంది. కిడ్నీలకు అధిక రక్తపోటు పెద్ద శత్రువు. ఇది కిడ్నీలను తీవ్రంగా దెబ్బతీస్తుంది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ సోడియం వాడకాన్ని రోజు మొత్తంలో 2 గ్రాముల కన్నా (చెంచా కన్నా తక్కువ) మించనీయొద్దు.

వండేటప్పుడు ఎంత ఉప్పు వేస్తామో కచ్చితంగా తెలియదు. అందువల్ల వండిన తర్వాత తినే ముందు కూరల మీద ఉప్పు చల్లుకుంటే మంచిది.

నిల్వ పచ్చళ్లు, సాస్‌లలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. వీటికి దూరంగా ఉండటం మంచిది. అప్పటికప్పుడు రోట్లో నూరుకునే పచ్చళ్లతో పెద్ద ఇబ్బంది ఉండదు.

చిప్స్, బయట శుద్ధిచేసి అమ్మే ఆహార పదార్థాలు, ఉప్పు కలిపి ఎండించిన చేపలకు దూరంగా ఉండటం మంచిది.

ద్రవాలు అవసరమైనంత

కిడ్నీలు చేసే మరో పని ద్రవాల మోతాదులను నియంత్రించటం. పొటాషియం, ఫాస్ఫరస్ వంటి ఎలక్ట్రోలైట్ల మోతాదులూ ద్రవాలూ ఒకదాని మీద మరోటి ఆధారపడి ఉంటాయి. ఒంట్లో ద్రవాల మోతాదు ఎక్కువైతే వాటిని మూత్రం రూపంలో బయటకు పంపిస్తాయి. అయితే కిడ్నీ జబ్బులో వడపోత సామర్థ్యం, మూత్రం తయారయ్యే ప్రక్రియ నెమ్మదిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ద్రవాలు ఎక్కువగా తీసుకుంటే కిడ్నీల మీద మరింత భారం పడుతుంది. ద్రవాలు సరిగా బయటకు రాకపోతే అవి ఒంట్లోనే ఉండిపోతాయి. గుండె, ఊపిరితిత్తుల చుట్టూరా.. కాళ్లలో, ఒళ్లంతా పోగుపడొచ్చు. దీంతో రక్తపోటు పెరగటం, ఆయాసం, కాళ్లు, ముఖం ఉబ్బటం వంటి సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి అవసరమైన మేరకే నీరు తాగాలి. కొందరికి రోజుకు రెండు లీటర్ల ద్రవాలు సరిపోతే, కొందరు లీటరుకే పరిమితం చేసుకోవాల్సి రావొచ్చు. ఇది కిడ్నీల వడపోత సామర్థ్యాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. మూత్రం ఎంత వస్తుందనే దాన్ని బట్టి నీరు తాగాలి.

నీరు ఒక్కటే కాదు.. కాఫీ, టీ వంటివీ ద్రవాల కిందికే వస్తాయి. గది ఉష్ణోగ్రత వద్ద కరిగే ఐస్‌క్రీమ్ కూడా ఒకరకంగా ద్రవ పదార్థమే.

నీరు తాగాలని అనిపించినప్పుడు ఓ ద్రాక్షపండును నోట్లో పెట్టుకొని నమలొచ్చు. చిన్న ఐస్‌ముక్కను నోట్లో పెట్టుకోవచ్చు. నోరు తడారుతున్నట్టు అనిపిస్తే పిప్పరమెంటు బిళ్లల వంటివి చప్పరించొచ్చు. దీంతో లాలాజలం ఊరుతుంది. దప్పిక తగ్గుతుంది.

డయాలిసిస్ చేయించుకునేవారికి చికిత్సకు ముందు, తర్వాత బరువు కొలుస్తుంటారు. రెండు డయాలసిస్‌ల మధ్య 2–3 కిలోల కన్నా ఎక్కువ బరువు పెరగకూడదు. అంతకన్నా ఎక్కువగా పెరిగితే ద్రవాలు ఎక్కువగా తీసుకుంటున్నారనే అర్థం. డయాలిసిస్‌తో మొత్తం ద్రవాలను తొలగించటం సాధ్యం కాదు. కాబట్టి ముందే తగ్గించుకోవటం ఉత్తమం.

పొటాషియం సరిగా

కిడ్నీ జబ్బు బాధితుల్లో పొటాషియం మోతాదులు ఎక్కువగా ఉంటాయి. ఇది గుండె, కండరాల సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి పొటాషియం మోతాదులు సరిగా ఉండేలా చూసుకోవాలి.

అరటి, బత్తాయి, నారింజ, మామిడి పండ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. మొక్కజొన్న, కిస్‌మిస్ వంటి ఎండు ఫలాలు.. బాదం, జీడిపప్పు వంటి గింజపప్పుల్లోనూ ఎక్కువే. కాబట్టి వీటిని తగ్గించుకోవాలి. మానేస్తే మంచిది. పొటాషియం తక్కువగా ఉండే యాపిల్, ద్రాక్షపండ్లు, జామ, పైనాపిల్, నేరేడు, స్ట్రాబెర్రీ, సీతాఫలం వంటివి మితంగా తీసుకోవచ్చు.

కూరగాయల్లో సొరకాయ, బీరకాయ, దొండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, కీరా, బెండకాయ, కాకరకాయ, ఉడికించిన క్యారెట్ వంటి వాటిల్లో పొటాషియం కాస్త తక్కువగా ఉంటుంది. వీటిని తినొచ్చు.

టొమాటో, బంగాళాదుంప, పాలకూర, చిలగడదుంప, కొబ్బరి, అరటికాయల్లో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. వీటిని పరిమితం చేసుకోవాలి లేదా మానెయ్యాలి.

కూరగాయల్లో పొటాషియంను తగ్గించుకోవటానికి ఒక చిట్కా ఉంది. కూరగాయలను చెక్కు తీసి, ముక్కలుగా కోసి మూడు, నాలుగు గంటల సేపు గోరువెచ్చటి నీటిలో నానబెట్టాలి. తర్వాత నీటిని వడగట్టి, ఉడికించి వండుకుంటే పొటాషియం కొంతవరకు తగ్గే అవకాశముంది. రాత్రిపూట గోరువెచ్చటి నీటిలో నానబెట్టి, మర్నాడు కూడా వండుకోవచ్చు.

విటమిన్ డి, విటమిన్లు అవసరం

విటమిన్ డి చురుకుగా మారటం కిడ్నీల మీద ఆధారపడి ఉంటుంది. అంటే కిడ్నీల పనితీరు తగ్గుతున్నకొద్దీ విటమిన్ డి మోతాదులూ పడిపోతుంటాయన్నమాట. అందువల్ల విటమిన్ డి మాత్రలు తీసుకోవాల్సి ఉంటుంది. కొందరికి క్యాల్షియం మాత్రలూ అవసరమవ్వచ్చు.

కొందరికి బి విటమిన్లు, ఐరన్ కూడా తగ్గొచ్చు. వీటిని భర్తీ చేయటమూ అవసరమే.

వ్యాయామం కీలకం

కిడ్నీ, గుండె ఆరోగ్యం ఒకదాంతో మరోటి ముడిపడి ఉంటాయి. కాబట్టి కిడ్నీజబ్బు బాధితులకు వ్యాయామం తప్పనిసరి. డాక్టర్ సలహా మేరకు నడక, జాగింగ్ వంటి ఏరోబిక్ వ్యాయామాలు చేయొచ్చు. ఇంట్లోనూ యోగాసనాల వంటివి వేయొచ్చు. క్యాల్షియం తగ్గటం వల్ల ఎముకలు పెళుసుబారే ప్రమాదముంది. అందువల్ల తేలికపాటి బరువులెత్తే వ్యాయామాలూ అవసరమే. ఆడవారికిది మరింత ముఖ్యం. దీంతో ఎముకలు, కండరాలు బలపడతాయి.

కొవ్వులు తక్కువగా

కిడ్నీజబ్బు గలవారిలో కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు, చెడ్డ కొలెస్ట్రాల్ పెరుగుతుంటాయి. అదే సమయంలో మంచి కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కాబట్టి నూనె, వెన్న, నెయ్యి, వనస్పతి వంటివి తగ్గించుకోవాలి. వేపుళ్లు అసలే తినొద్దు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

శనివారం సెప్టెంబర్ 05, 2026

# అడోబ్ సీఈఓగా మళ్లీ భారతీయుడే..




అమెరికాకు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ అడోబ్ నాయకత్వ పగ్గాలు మళ్లీ భారతీయుడికే దక్కాయి. ఇప్పటివరకు సీఈఓగా ఉన్న శంతను నారాయణ్ ఆ పదవి నుంచి వైదొలుగుతున్న సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో కంపెనీ నూతన సీఈఓ గా అనిల్ చక్రవర్తి నియమితులయ్యారు. డిసెంబర్ 1న అనిల్ ఈ కొత్త బాధ్యతలు స్వీకరించనున్నట్లు కంపెనీ వెల్లడించింది.

ప్రస్తుతం మార్కెట్‌లో ఏఐ ప్రభావం నేపథ్యంలో డిజైన్ క్రియేటివ్ సాఫ్ట్‌వేర్‌లో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి అడోబ్ కృషి చేస్తోంది. ఈ నేపథ్యంలో సంస్థలో నాయకత్వ మార్పు చోటుచేసుకోవడం గమనార్హం. దాదాపు రెండు దశాబ్దాలుగా సీఈఓగా కొనసాగుతోన్న శంతను నారాయణ్ (రాష్ట్రుఖ్ఖుఅబ చీఖుతీఖుఎవఅ) ఈ పదవి నుంచి వైదొలుగుతున్నట్లు మార్చిలో కంపెనీ ప్రకటించింది. ప్రస్తుతం ఈయన ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత ఏఐ యుగంలో అడోబ్ వృద్ధికి నాయకత్వం వహించడానికి అనిల్ సరైన వ్యక్తి అని నమ్ముతున్నానని శంతను నారాయణ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**ఏఐ వినియోగంలో అగ్రగామి భారత్**

భారత్‌కు చెందిన అనిల్ చక్రవర్తి ఐఐటీ వారణాసి నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ చదివారు. మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మాస్టర్ ఆఫ్ సైన్స్, పీహెచ్‌డీ పట్టాలు పొందారు. 2020లో ఆయన అడోబ్‌లో చేరారు. కొన్నేళ్లపాటు డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ వ్యాపారానికి నాయకత్వం వహించారు. అనంతరం కస్టమర్ సపోర్ట్ కార్యకలాపాలను పర్యవేక్షించే బాధ్యత చేపట్టారు. అదే సమయంలో సంస్థ గ్లోబల్ సేల్స్‌ను కూడా పర్యవేక్షించారు. అడోబ్‌లో చేరడానికి ముందు అనిల్ చక్రవర్తి క్లౌడ్ డేటా–మేనేజ్‌మెంట్ కంపెనీ ఇన్‌ఫర్మేటికాలో నాలుగేళ్ల పాటు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

# 1,00,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నాం:

## ఫోక్స్‌వ్యాగన్ ప్రకటన



జర్మనీ కార్ల తయారీ దిగ్గజం ఫోక్స్‌వ్యాగన్ భారీ సంఖ్యలో ఉద్యోగులను తగ్గించుకోనుంది . ఈ దశాబ్దం చివరినాటికి లక్ష ఉద్యోగాలకు కోత పెట్టనుంది. ఈ మేరకు యాజమాన్యం, కార్మిక సంఘాలు ఒక అంగీకారానికి వచ్చాయని కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. తొలుత 50వేల మందిని తొలగించాలని నిర్ణయించిన సంస్థ.. అదనంగా మరో 50వేలమంది తొలగింపు ప్రణాళికను కూడా ఆమోదించినట్లు చెప్పింది. "కంపెనీ ఆర్థికపరమైన అంశాలకు తగ్గట్టుగా శ్రామికశక్తి సర్దుబాటు చేయడం తప్పనిసరి" అని పేర్కొంది. ఇదే జరిగితే.. ఇది ఆటో పరిశ్రమ చరిత్రలోనే అతిపెద్ద పునర్వ్యవస్థీకరణ కానుంది.

కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో ఈ లక్ష మంది దాదాపు 15 శాతానికి సమానం. ప్రస్తుతం ఫోక్స్ వ్యాగన్ గ్రూప్‌లో దాదాపు 6.67 లక్షల మంది పనిచేస్తున్నారు. ఒక్క జర్మనీలోనే 43 శాతం మంది విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ కోతలను కార్మిక సంఘాలు వ్యతిరేకించినట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఇప్పుడు కంపెనీ ప్రకటనలో కోతలకు ఆ సంఘాలు కూడా అంగీకరించినట్లు పేర్కొనడం గమనార్హం. అలాగే నాలుగు జర్మన్ ప్లాంట్లను మూసే ప్రణాళికను ప్రస్తావించింది.

పేపాల్‌లో లేఆఫ్‌లు.. భారీగా ఉద్యోగుల తొలగింపు

ఇదిలాఉంటే, ఉంటే.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అయ్యే భారీ ఖర్చులు, చైనా నుంచి ఎదురవుతున్న తీవ్రమైన పోటీ, అంతర్జాతీయ టారిఫ్‌ల ఒత్తిళ్లను తట్టుకోవడానికి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఈ సంస్థ ఫోక్స్‌వ్యాగన్, ఆడి, పోర్షే, లాంబోర్గిని, బెంట్లీ వంటి పాసింజర్ వాహనాలతో పాటు, స్కానియా, డుకాటీ వంటి కమర్షియల్, టూవీలర్ ఆటోమొబైల్ బ్రాండ్లను నిర్వహిస్తోంది. దివాలా తీసినట్లు 2009లో జనరల్ మోటార్స్ ప్రకటించిన తర్వాత 50,000 మంది ఉద్యోగులను తొలగించింది. ఇప్పుడు ఫోక్స్ వ్యాగన్ లేఆఫ్‌ల సంఖ్య దానిని అధిగమించింది.

# నాలుగు రోజుల వరుస నష్టాలకు విరామం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాల్లో ముగిశాయి. అమెరికాలో వడ్డీ రేట్ల భయాలు సన్నగిల్లడంతో అంతర్జాతీయ మార్కెట్లు సహా దేశీయ మార్కెట్ సూచీలు లాభపడ్డాయి. దీంతో నాలుగు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది.

సెన్సెక్స్ ఉదయం 76,657.02 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,152.86) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,883.14 పాయింట్ల వద్ద గరిష్టాన్ని తాకిన సూచీ.. చివరికి 362.57 పాయింట్ల లాభంతో 76,515.43 వద్ద ముగిసింది.




**మార్కెట్ వివరాలు**

| | |
|---|---|
| డాలరుతో రూపాయి మారకం విలువ | 94.49 |
| బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర | 95.22 డాలర్లు |
| బంగారం ఔన్సు ధర | 4,472 డాలర్లు |

నిఫ్టీ సైతం 24.25 పాయింట్ల లాభంతో 23,897.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 94.49గా ఉంది.

**లాభపడ్డ టాప్ షేర్లు (సెన్సెక్స్ 30)**

టాటా స్టీల్, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, అదానీ పోర్ట్స్

**నష్టపోయిన టాప్ షేర్లు (సెన్సెక్స్ 30)**

భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఏషియన్ పేయింట్స్, టీసీఎస్

# కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్.. ప్రాజెక్ట్‌కు ఒక్కరూ ముందుకు రాలేదు



దిల్లీ: కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు ఆదరణ కరవైంది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకం కింద ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఒక్కరూ ముందుకు రాలేదు. సెప్టెంబర్ 7తో ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగియనుండగా.. ప్రైవేటు సంస్థల నుంచి గానీ, ప్రభుత్వ రంగం నుంచి గానీ ఒక్క దరఖాస్తూ రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. మన దేశంలో బొగ్గు నిల్వలు పుష్కలం. కానీ కర్బన ఉద్గారాల బెడద కారణంగా వాటిని సమర్థంగా వినియోగించుకోలేక.. ఇంధన అవసరాల కోసం దిగుమతులపైనే అధికంగా ఆధారపడుతున్నాం. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు 'బొగ్గు వాయువీకరణ (కోల్ గ్యాసిఫికేషన్)' విధానాన్ని ఆయుధంగా మలచుకోవాలని కేంద్రం తాజాగా సంకల్పించింది. ఇందుకోసం రూ.37,500 కోట్లతో ప్రోత్సాహక పథకానికి మే నెలలో ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆమోద ముద్ర పడింది. 75 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయడమే లక్ష్యంగా ఇటీవల ఈ పథకాన్ని కేంద్రం ప్రకటించింది.

# కెన్యా యూనిట్‌లో సమస్య పరిష్కారానికి సిద్ధం: టాటా కెమికల్స్




కెన్యా లోని టాటా కెమికల్స్ కార్యకలాపాలు నిలిపేయాలని ఆ దేశాధ్యక్షుడు చేసిన హెచ్చరికలపై టాటా గ్రూప్‌నకు చెందిన టాటా కెమికల్స్ స్పందించింది. ఆ యూనిట్‌లో సమస్యను చట్టబద్ధంగా పరిష్కరించుకోవడానికి సిద్ధమవుతున్నట్లు తెలిపింది. ఈ విషయంపై ప్రభుత్వంతో చర్చలు జరపనున్నట్లు వెల్లడించింది. 2005లో టాటా కెమికల్స్ మగాడి లిమిటెడ్ (౧జమీా) ప్లాంట్‌ను ప్రారంభించినప్పటి నుంచి తూర్పు ఆఫ్రికా దేశ ఆర్థిక వ్యవస్థలో తమ సంస్థ కీలక పాత్ర పోషించిందని పేర్కొంది. పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపింది.

జులై 28, 2026న ఆ ప్రదేశంలో మైనింగ్ కార్యకలాపాలను నిలిపివేసినట్లు కంపెనీ వెల్లడించింది. వాటికి సంబంధించిన మైనింగ్ పత్రాలను సంబంధిత మంత్రిత్వ శాఖకు సమర్పించినట్లు తెలిపింది. మంత్రిత్వ శాఖ లేవనెత్తిన అన్ని అంశాలకు సంబంధించిన సమగ్ర నివేదికలు అందించినట్లు పేర్కొంది. తదుపరి ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నట్లు స్పష్టం చేసింది. ఉద్యోగులు, మగాడి కమ్యూనిటీ, కెన్యాలోని వాటాదారుల సంక్షేమంపై కట్టుబడి ఉన్నామంది. కెన్యా ఆర్థికాభివృద్ధే తమ ప్రధాన ప్రాధాన్యతగా కొనసాగుతుందని స్పష్టం చేసింది.

**కెన్యా అధ్యక్షుడు ఏమన్నారంటే..?**

కెన్యా అధ్యక్షుడు విలియం రూటో (ఖవఅఖు ౢాతీవంఙఅవత్ ఔఙశ్రీశ్రీఖుఎ =బ్శీ) గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లేక్ మగాడి ప్రాంతంలోని టాటా కెమికల్స్ కార్యకలాపాలు నిలిపేయాలని కంపెనీని ఆదేశించారు. తమ దేశంలోని వనరులను ఉపయోగించుకుంటున్నప్పటికీ.. ఆ కంపెనీ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వట్లేదని ఆరోపించారు. టాటాకు సుమారు 100 ఏళ్ల కాంట్రాక్ట్ ఉన్నప్పటికీ తమ పౌరులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. అందువల్ల కంపెనీని మూసివేయాలని ఆదేశించారు. కాగా, టాటా కెమికల్స్ మగాడి ఆఫ్రికాలోనే అతిపెద్ద సోడా యాష్ ఉత్పత్తి కేంద్రంగా పేరొందింది.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

శనివారం సెప్టెంబర్ 05, 2026




# 75 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా..

## భారత్, జపాన్ మధ్య టీ20 మ్యాచ్

భారత్, జపాన్ మధ్య ఏళ్లుగా విడదీయరాని సంబంధం ఉంది. ఆ దేశానికి చెందిన ఎన్నో ప్రముఖ సంస్థలు భారత్‌లో కంపెనీలు స్థాపించి ఇక్కడి అభివృద్ధిలో భాగస్వాములయ్యాయి. భారత్, జపాన్ మధ్య 75 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా భారత పురుషుల క్రికెట్ టీమ్ సెప్టెంబర్ 22న ఆ దేశంతో టీ20 మ్యాచ్ ఆడబోతోంది. ఇరు దేశాల్లో ఇది చరిత్రాత్మంగా నిలవనుంది. ఈ విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది. జపాన్‌లోని టోచిగిలో ఉన్న సానో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ మ్యాచ్ నిర్వహించనున్నారు.

భారత ప్రధాని మోదీ, జపాన్ ప్రధాని సనాయె తకాయిచి మధ్య జరిగిన భేటీలో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ మ్యాచ్‌ను నిర్వహించనున్నారు. ఇరు దేశాల్లోని క్రీడలు, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి చేపట్టిన 'స్పోర్ట్ 75'లో ఇది భాగమని బీసీసీఐ పేర్కొంది. ఈ నెలలోనే జపాన్ వేదికగా ఆసియా క్రీడలు ప్రారంభం కానున్నాయి. అయితే, భారత క్రికెట్ పురుషుల జట్టు బైతో నేరుగా క్వార్టర్ ఫైనల్స్ రౌండ్‌లో ఆడనుంది. జపాన్ గ్రూప్ స్టేజీలో ఆడనుంది.

భారత్, జపాన్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్‌ను బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా కీలక ఘట్టంగా అభివర్ణించారు. చారిత్రక ఘట్టంలో భాగమవుతున్నందుకు బీసీసీఐకి ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మ్యాచ్ జపాన్, తూర్పు ఆసియా ప్రాంతాలకు క్రికెట్‌ను పరిచయం చేసేందుకు విస్తృత అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రపంచ ఛాంపియన్‌ను తమ దేశంలోకి ఆహ్వానించడం ఒక మైలురాయి అని జపాన్ క్రికెట్ అసోసియేషన్ సీఈవో నావోకీ మియాజీ పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంతో టీ20 ర్యాంకింగ్స్‌లో 41వ స్థానంలో ఉన్న జపాన్‌కు.. టీ20 ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచిన భారత్‌తో తలపడడం ఓ అరుదైన అవకాశంగా చెప్పవచ్చు.

# మూడున్నరేళ్లకే బ్యాట్ పట్టి..

## ఫాస్ట్‌గా టాప్ రేటింగ్ సాధించి!



ఇప్పుడంటే వైభవ్ సూర్యవంశీ తన దూకుడుతో అందరి దృష్టిలో పడ్డాడు కానీ.. ఏడాది ముందు వరకూ మరో ప్లేయర్ గురించే చర్చ జరిగేది. పొట్టి ఫార్మాట్‌లోకి అడుగు పెట్టిన కొన్నాళ్లకే అగ్రస్థానం దక్కించుకొని ఔరా అనిపించాడు. స్టైలిష్ లుక్‌తోనూ అందరి మనసులను దోచిన ఆ కుర్రాడే అభిషేక్ శర్మ . ఇవాళ ఈ యంగ్ బ్యాటర్ బర్త్‌డే.

**ఒక్క ఏడాదిలోనే..**

అభిషేక్ శర్మ ఇప్పటి వరకు 56 అంతర్జాతీయ టీ20 మ్యాచులు ఆడాడు. భారత జట్టులోకి జులై 2024లో అరంగేట్రం చేశాడు. అంటే ఇప్పటికి సరిగ్గా 27 నెలలు మాత్రమే. అప్పట్నుంచి దాదాపు ప్రతి టీ20లోనూ ఆడాడు. గతేడాది ఫిబ్రవరిలో ఇంగ్లాండ్‌పై కేవలం 54 బంతుల్లోనే 135 పరుగులు చేసి ఆశ్చర్యపరిచాడు. అదే అతడిని ఐసీసీ టీ20 ర్యాంకుల్లోకి దూసుకెళ్లేలా చేసింది. తర్వాత ప్రతి మ్యాచ్‌లోనూ బాదడమే. గత ఆసియా కప్‌లో ఏడు మ్యాచుల్లో 200 స్ట్రైక్‌రేట్‌తో 314 పరుగులు చేశాడంటే అతడి దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఆ టోర్నీలో శ్రీలంకపై 61 పరుగుల ఇన్నింగ్స్‌తో ఐసీసీ టాప్ రేటింగ్ (931 పాయింట్లు)ను అందుకొని రికార్డు సృష్టించాడు. అప్పటి వరకూ ఇంగ్లాండ్ ఆటగాడు డేవిడ్ మలన్ (919) పేరిట ఈ ఘనత ఉండేది. గతేడాది ఒక క్యాలెండర్ ఇయర్‌లో 202 స్ట్రైక్‌రేట్‌తో 1000కిపైగా పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా ఘనత సాధించాడు.

సచిన్ లాంటి కెరీర్‌ను సూర్యవంశీ నిర్మించుకోవాలి: సైకియా

**యువీ ప్రభావం..**

యువరాజ్ సింగ్‌ను అభిషేక్ శర్మ ఆరాధిస్తాడు. ఇక బ్రియాన్ లారా అంటే కూడా ఇష్టమే. వీరిద్దరి దూకుడును అభిషేక్‌లో చూడొచ్చు. కొవిడ్ సమయంలో యువీ వద్దే క్రికెట్ నైపుణ్యాలకు అభి పదునుపెట్టుకున్నాడు. ఇప్పటికీ యువీతో కలిసి ప్రాక్టీస్ చేస్తుంటాడు. ఈ మాజీ క్రికెటర్‌ను తన గురువుగా చెబుతుంటాడు. ఇక సోషల్ మీడియాలోనూ అభిషేక్ యాక్టివ్‌గా ఉంటాడు. అతడి ఇన్‌స్టాను దాదాపు 11 మిలియన్ల మంది ఫాలో అవుతారు. స్టైలిష్ లుక్‌తో కనిపించే అభి ఓసారి తన సహచరుడు వైభవ్ సూర్యవంశీని కూడా తనలాగే మార్చేశాడు. ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నప్పుడు వింబుల్డన్ మ్యాచ్‌ను చూసేందుకు వెళ్లిన వీరి ఫొటోలు వైరల్‌గా మారాయి.

**బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లోనూ**

పొట్టి ఫార్మాట్ అంటేనే వీరబాదుడు. అందుకే 26 ఏళ్ల అభిషేక్ శర్మ ను టీ20 స్పెషలిస్ట్ అంటారు. కేవలం బ్యాటర్ అయితే ఇంత చర్చ అవసరం లేదు. బంతితోనూ మెరిపించగలడు. జాతీయ జట్టుకు ఆడేటప్పుడూ తన పార్ట్‌టైమ్ స్పిన్‌తో ఆకట్టుకున్నాడు. మూడున్నరేళ్ల వయసులోనే బ్యాట్‌ను చేతబట్టాడు. అతడి తండ్రి రాజ్ కుమార్‌కు దేశవాళీ క్రికెట్ ఆడిన అనుభవం ఉంది. అందుకేనేమో.. అభి చాలా త్వరగా క్రికెట్ పాఠాలను నేర్చుకున్నాడు. 2015-16 విజయ్ మర్చంట్ ట్రోఫీలో 1,200కిపైగా పరుగులు చేయడమే గాక, 57 వికెట్లు పడగొట్టాడు. ఆసియా కప్‌లో అండర్-19 జట్టుకు సారథిగానూ పనిచేశాడు. 17 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చాడు. 2018 వేలంలో నాటి ఢిల్లీ డేర్‌డెవిల్స్ అతడిని తీసుకుంది. మొదట్లో పెద్దగా ప్రభావం చూపించని ఈ కుర్రాడు.. ఎప్పుడైతే సన్‌రైజర్స్‌కు మారాడో, అప్పటినుంచి తనలోని అసలైన హిట్టర్‌కు బయటకు తెచ్చాడు. రికార్డులను కొల్లగొట్టాడు. అదే అతడిని భారత జట్టులోకి వచ్చేలా చేసింది.




# సబలెంకా, స్వైటెక్ జోరు

**మూడో రౌండ్లోకి ప్రవేశం**

**అల్కరాస్ ముందంజ**

**యుఎస్ ఓపెన్**

**సబలెంకా**



యుఎస్ ఓపెన్లో టైటిల్ ఫేవరెట్లు అ ర్యా నా సబలెంకా (బెలారస్), ఇగా స్వైటెక్ (పోలెండ్) దూసుకెళు న్నారు. మహిళల సింగిల్స్ రెండో రౌండ్లో డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకా 6-1, 6-1తో పొలీనా ఇయాసెంకో (రష్యా)ను చిత్తు చేసింది. తొలి సెట్ ఆరంభంలోనే ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసిన ఈ బెలారస్ స్టార్.. 5-0తో తిరుగులేని స్థితిలో నిలిచింది. అదే జోరుతో సెట్ గెలిచింది. రెండో సెట్ కూడా తొలి సెట్ మాదిరే సాగింది. 5-1తో ఆధిక్యంలో నిలిచిన సబలెంకా.. అదే ఊపులో సెట్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. ఆరుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసిన సబలెంకా.. 24 విన్నర్లు, 3 ఏస్‌లు కొట్టింది. మరో మ్యాచ్‌లో స్వైటెక్ 6-3, 6-2తో నాడియా పొడోర్స్కా (అర్జెంటీనా)ను ఓడించింది. ఆరో సీడ్ నోస్కోవా (చెకియా), ఏడో సీడ్ ముచోవా (చెకియా), 11వ సీడ్ కోస్త్యుక్ (ఉక్రెయిన్), 13వ సీడ్ ఒసాకా (జపాన్) ముందంజ వేశారు. నోస్కోవా 6-4, 6-2తో టౌరారుడీ (థాయ్‌లాండ్)పై, కోస్త్యుక్ 6-1, 7-5తో స్లోన్ (అమెరికా)పై, ముచోవా 6-1, 6-0తో బౌల్టర్ (బ్రిటన్)పై, ఒసాకా 6-2, 5-7, 6-1తో సినియాకోవా (చెకియా)పై నెగ్గారు. స్వితోలినా (ఉక్రెయిన్), పొటపోవా (ఆస్ట్రియా) కూడా మూడో రౌండ్ చేరారు.

# సచిన్ లాంటి కెరీర్‌ను సూర్యవంశీ నిర్మించుకోవాలి: సైకియా



ఇంటర్నెట్ డెస్క్: యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ప్రశంసల వర్షం కురిపించారు. దిగ్గజ క్రికెటర్ సచిన్ తెందుల్కర్‌లా అద్భుతమైన కెరీర్‌ను నిర్మించుకోవాలని సూచించారు. ఏదో ఒక సిరీస్ లేదా ఒక సంవత్సరంలో మాత్రమే కన్పించే వండర్ ప్లేయర్‌గా మారకూడదన్నారు. గురువారం బీసీసీఐ రివ్యూ మీటింగ్ జరిగిన సంగతి తెలిసిందే. అనంతరం సైకియా విలేకర్లతో మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వైభవ్ సూర్యవంశీ ప్రస్తావననూ తీసుకొచ్చారు. "ఓ 15 ఏళ్ల కుర్రాడిని అంతర్జాతీయ క్రికెట్‌లోకి తీసుకొచ్చినందుకు బీసీసీఐ గర్వపడుతోంది. అతడి సత్తా ఏంటో ఇప్పటికే అభిమానులకు చూపించాడు. ముమ్మందూ ఇలానే సరైన మార్గంలో సాగాలని కోరుకుంటున్నా. కొన్ని మ్యాచులకే పరిమితం కాకుండా.. సుదీర్ఘమైన కెరీర్‌ను నిర్మించుకోవాలి. అందుకు భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్‌ను వైభవ్ ఆదర్శంగా తీసుకోవాలి. అంతర్జాతీయ కెరీర్‌లో అతడు వేసే ప్రతి అడుగును అన్ని కోణాల నుంచి నిశితంగా గమనిస్తూనే ఉంటాం. వైభవ్ భవిష్యత్తుపై బీసీసీఐ ప్రత్యేక దృష్టిసారించింది" అని సైకియా వెల్లడించారు.

**సఫారీలతో వన్డే సిరీస్ ?**

ఇదిలా ఉండగా.. వచ్చే ఏడాది వన్డే ప్రపంచ కప్ జరగనుంది. దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అయితే, వరల్డ్ కప్ ముంగిట సఫారీ జట్టుతో సిరీస్ ఆడితే బాగుంటుందనేది భారత జట్టు ఆలోచన. ఇదే విషయమై మేనేజ్‌మెంట్ కూడా దక్షిణాఫ్రికా బోర్డుతో మాట్లాడినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వన్డే సిరీస్‌లో కనీసం నాలుగు నుంచి ఆరు మ్యాచులు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ మేరకు బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు, భారత ఆటగాళ్ల ఫిట్‌నెస్ విషయంలోనూ బోర్డు కఠినంగా ఉండనుంది. రివ్యూ మీటింగ్‌లో ఇదే ప్రధాన అంశంగా చర్చించినట్లు సమాచారం.



# 140కిలోలు ఎత్తి ఇంటర్నెట్ సెన్సేషన్..

## ఆన్‌లైన్ వేధింపులపై ఆవేదన

సంచలన ప్రదర్శనతో భారత క్రీడాభిమానులను ఆకట్టుకున్న కేయా బెనర్జీకి ఆన్‌లైన్ వేధింపులు ఎదురయ్యాయి. స్వయంగా ఆమే తన ఆవేదనను వెల్లడించింది. ఇటీవలే ఐపీఎఫ్ వరల్డ్ సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో కేయా రజతం సాధించిన సంగతి తెలిసిందే. ఏకంగా 140 కిలోలు ఎత్తింది. కేవలం 21 ఏళ్ల వయసులో తన బరువు కంటే మూడున్నర రెట్లు అధికంగా లిఫ్ట్ చేసిందని సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, కొందరు తన చిత్రాలను అసభ్యకరంగా మార్చి వేధింపులకు గురి చేస్తున్నారంటూ ఆమె వాపోయింది. ఈ మేరకు తన కొత్త ఖాతా నుంచి సుదీర్ఘమైన పోస్టు పెట్టింది.

"హాయ్.. నేను చేసిన ఈ పోస్టును చదివేందుకు ఆగినందుకు కృతజ్ఞతలు. నేను ఇటీవలే ఛాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్ సాధించాను. నా కష్టాన్ని గుర్తించి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. అయితే, ఓ భారత మహిళా అథ్లెట్‌గా నేను ఆన్‌లైన్‌లో ఎదురైన లైంగిక వేధింపులతో పోరాడా. సోషల్ మీడియా నాపేరు మీద ఫేక్ ఖాతాలను చూశా. నా జాతి, వంశం, కులానికి సంబంధించి చెత్త సంభాషణలు ఇంకా కలవరానికి గురి చేస్తున్నాయి. నా శరీరం, ముఖాన్ని అసభ్యకరంగా మార్ఫింగ్ చేసిన వేలాది ఏఐ జనరేటెడ్ ఫొటోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడం నన్ను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది.

నేనెప్పుడూ నా వ్యక్తిగత ఖాతాల నుంచి ఫొటోలను షేర్ చేయను. ప్రైవేట్ పర్సన్‌గానే ఉండేందుకు ఇష్టపడతా. నా పాత అకౌంట్స్‌లోనూ అలాంటి ఉండవు. జీవితంలో క్రీడలను ఎంచుకోవడానికి కారణం సవాళ్లను ఎదుర్కొని ముందుకు సాగడమే నా లక్ష్యం. అయితే, ప్రతి రోజూ నిద్రలేవగానే నా ఫీడ్ అంతా ఈ నకిలీ ఏఐ చిత్రాలతోనే నిడిపోవడంతో అసహనం కలుగుతోంది. నా పాత అకౌంట్‌ను ఇప్పటికే ఇన్‌స్టా సస్పెండ్ చేసింది. అందులో కేవలం 300 మంది ఫాలోవర్లు మాత్రమే ఉన్నారు. ఇప్పుడు కొత్త అకౌంట్ నుంచి ఈ పోస్టు పెడుతున్నా. దీనిని కూడా బహిర్గతం చేయాలని ఎప్పుడూ అనుకోలేదు. క్రీడల్లో నేను సాధించిన విజయాలను మాత్రమే ప్రస్తావించాలని భావించా. అయితే, నా ఖాతా మళ్లీ సస్పెండ్ కాకుండా ఉండేందుకే నా పక్షాన నేను నిలబడేందుకు నాకు వేరే మార్గం కనిపించడం లేదు. అందుకే, ఇప్పుడు ఈ విషయాలను వెల్లడించా" అని కేయా బెనర్జీ (ఖవఝ్ఞు ద్ఞుఅవతీయఱ) తన పోస్టులో పేర్కొంది.

